# రాజధానుల ప్రకటన చారిత్రక తప్పిదం

**- డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి**



**వేంపల్లె మేజర్ న్యూస్:**2019 ఏడాది డిసెంబర్ 17న రాష్ట్ర అసెంబ్లీలో సిఎం జగన్ 3 రాజధానుల ప్రకటన చేయడం చారిత్రక తప్పిదమని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. దీంతో దేశంలోనే రాజధాని లేని రాష్ట్రమైందన్నారు. అలాగే రాష్ట్ర ప్రగతి ఆగిపోయిందని తులసిరెడ్డి మండిపడ్డారు. వైకాపాను ఓడించేందుకు ఇదోక కారణం చాలన్నారు. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అమరావతి అన్నారు. ఇదే కాంగ్రెస్ పార్టీ నినాదం, విధానమని వ్యక్తపరిచారు. దేవతల రాజధాని అమరావతి, ఆంధ్రుల రాజధాని అమరావతి అని అన్నారు.అలాగే మండలంలోని వెలమవారిపల్లి గ్రామానికి చెందిన మాజీ విఆర్ఓ వెంకటరావు వార్ధక్యం, అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన భౌతిక కయానికి ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి, జడ్పీటీసీ ఎమ్. రవికుమార్ రెడ్డి, అమర్నాధ్ రెడ్డి, నరసింహరెడ్డి, ఉత్తన్న, సుబ్బరాయుడు, వెంకటేష్ తదితరులు శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.


నేటి దినపత్రిక

# సూర్య

17 వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా

సోమవారం 18 డిసెంబర్ 2023 : పేజీలు 10




# వైభవంగా శ్రీకృష్ణదేవరాయల కాంస్య విగ్రహావిష్కరణ

**- ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పెద్దిరెడ్డి,ఎమ్మెల్యేలు**

**- బ్రహ్మాండమైన ఏర్పాట్లు చేసిన మదనపల్లె బలిజ జేఏసీ నాయకులు**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణం,బసినకొండ పంచాయతీ,పుంగనూరు రోడ్డు వై జంక్షన్ నందు బలిజ జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ దేవరాయలు కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,కైవారం పీఠం ధర్మకర్త ఎం.ఎస్. జయరామయ్య, మదనపల్లె ఎమ్మెల్యే ఎం.నవాజ్ బాషా,తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి,చిత్తూరు ఎమ్మెల్యే జంగాలపల్లె శ్రీనివాసులు,కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు,మాజీ టిటిడి పాలక మండలి సభ్యులు పోకల అశోక్ కుమార్,డీకే తేజస్వినిలు విచ్చేశారు.అతిథులను మదనపల్లె బలిజ జేఏసి నాయకులు సాదరంగా ఆహ్వానించారు.ముందుగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా శ్రీకృష్ణ దేవరాయలు సర్కిల్ కు రిబ్బన్ కట్ చేశారు.అనంతరం విగ్రహాన్ని ఆవిష్కరించి,నిలువెత్తు పూలమాలలు వేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి,మాట్లాడుతూ శ్రీకృష్ణ దేవరాయులు గొప్ప పరిపాలన దక్షుడన్నారు.ఆయన పాలనా కాలం దక్షిణ భారతదేశం ఓ వెలువ వెలిగిందన్నారు.ప్రజల శ్రేయస్సు కోసం ఆయన అనేక సంస్కరణలు చేపట్టారన్నారు.మదనపల్లి బలిజ జెఏసి నాయకులు కోరిక మేరకు రెండుచోట్ల శ్రీకృష్ణదేవరాయల విగ్రహాలను ఏర్పాటుచేయడం మిగతా 2లో

# ప్రొద్దుటూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నేనే...!

## - టిడిపి అభ్యర్థి ఎవరో చెప్పగలరా..?

## - ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** 2024 ప్రొద్దుటూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తానేనని టిడిపి అభ్యర్థి ఎవరో చెప్పగలరా అంటూ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం వైఎంఆర్ కాలనీలో పోరెడ్డి నరసింహారెడ్డి నివాసంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతవారం రోజులుగా తాను ప్రొద్దుటూరులో లేనందున, ప్రజలకు అందుబాటులో లేదన్నారు అందుకు గాను ఆదివారం గోపవరం పంచాయతీ పరిధిలో దాదాపు 5 కోట్ల రూపాయల నిధులతో పార్క్ కొరకు భూమిపూజ నిర్వహించామని, జమ్మలమడుగు రోడ్డు నందు రాచమల్లు కాలనీ నూతన రోడ్డు, మురుగు కాలువల నిర్మాణం కొరకు అంచనా వేశామని వివరించారు. మౌలిక వసతులు కల్పించి ప్రొద్దుటూరును అభివృద్ధి చేస్తానని మాట ఇస్తున్నానన్నారు. వేల కోట్ల రూపాయల నిధులతో సంక్షేమం, అభివృద్ధి జరుగుతోందని, 21వ తేదీన జగనన్న కాలనీలో నిర్మాణం అయిన ఇల్లు లబ్ధిదారులకు అందిస్తున్నామని వి . వైసిపి పార్టీ నాయకులు కార్యకర్తలు నాకు అండగా నిలిచారన్నారు. వైసీపీ కి పులివెందుల తరువాత ప్రొద్దుటూరు నియోజకవర్గం అత్యంత బలమైన నియోజకవర్గమని స్పష్టం చేశారు. పత్రికలు అబద్దాలకు వారసులుగా నిలుస్తున్నాయని, అసత్య కథనాల ప్రచురణలో పత్రిక కౌన్సిలర్ ఇర్ఫాన్ విందుకు ఆహ్వానిస్తే అందులో తప్పు ఏమి ఉందని, రాచమల్లు కోటకు బీటలువారాయి అని ప్రచురణ చేశారని, అందుకే కడపలో ఆ దినపత్రిక కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించామని వివరించారు. తన కోటకు బీటలు ఎప్పుడు రావని, తనది కుట్రలు మోసాల తో నిర్మించిన కోట కాదని, ప్రేమ త్యాగం తో నిర్మించానని తెలిపారు. వైసీపీ ప్రొద్దుటూరులో ఐకమత్యం తో బలంగా ఉందన్నారు. టిడిపి టిక్కెట్ ఇప్పటికీ ఎవరికి అనేది తెలియదని, టిడిపి లో టికెట్ పందాలు జరుగుతున్నాయని విమర్శించారు. రానున్నది వైసీపీ ప్రభుత్వం, ప్రజలు తిరిగి మరలా వైసీపీ నీ అధికారంలోకి తెస్తారని తెలిపారు.

## ఆర్కేవ్యాలీలో థింక్ క్లీన్..యూజ్ బిన్




వివరాలు 2లో



## మన్నూరు ఈద్గాకు 10 లక్షలు విరాళం

## వికలాంగులనేత రఘునాథరెడ్డికి విశిష్ట పురస్కారం

వివరాలు 4లో



## శానిటేషన్‌పై నిర్లక్ష్యం వహిస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు



**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలంతుఫాను ప్రభావంతో మండల వ్యాప్తంగా చెరువులు నిండడం తద్వారా వర్షపు నీరు నిలవడం దోమల ఉధృతి పెరగడం వెంట వెంటనే జరిగాయి.కొన్ని గ్రామాలలో మినహా మండల వ్యాప్తంగా పారిశుద్ధ్య పనులు చేపట్టడంలోనూ, దోమల ఉధృతి తగ్గించడంలోనూ స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపడం లేదన్న విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఎక్కడ చూసినా దోమలు, అపరిశుభ్రతలు తప్ప పరిశుభ్రత కనిపించలేదన్న మాటలు వినబడుతున్నాయి. దోమల నివారణకై బ్లీచింగ్ చల్లడం, యాంటీ లార్వా స్ప్రే మందులను పిచికారి చేయడం, నిరోధక ఆయిల్ బాల్స్, ఫాంగ్ మిషన్ తో పొగను విడిచిపెట్టడం తదితర మార్గాలు ఉన్నప్పటికీ ఏ ఒక్కటి చేపట్టకపోవడం ఏమిటని ప్రజల ప్రశ్నిస్తున్నారు.. వీటన్నింటినీ పర్యవేక్షించాల్సిన మండల అభివృద్ధి అధికారులు కార్యాలయాలకే పరిమితం కావడం ప్రజా ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడమే అన్న వాదనలు వినపడుతున్నాయి. ప్రస్తుతం వాతావరణం చల్లబడడంతో జలుబు, దగ్గు,జ్వరం లాంటి వ్యాధులు ప్రబలుతుండగా ఆరోగ్య సిబ్బంది నామ మాత్రంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు అంటున్నారు. అధికారులు వెంటనే స్పందించి ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేయాల్సిందిగా మండల ప్రజలు కోరుతున్నారు. కొద్దిమంది సర్పంచులు మాత్రమే పరిశుభ్రత పై దృష్టి పెట్టడం జరిగింది.



## మన్నూరు ఈద్గాకు 10 లక్షలు విరాళం

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్:**ఆదివారం రాజంపేట ఈద్గాలోలో టిడిపి నేత గంటా నరహరి ముస్లిం మైనారిటీల తో ఆత్మీయ సమావేశం.నిర్వహించడం జరిగింది ఈ సమావేశం లో మాట లాడుతు వైసిపి ప్రభుత్వంలో ముస్లింలకూ అన్యాయం జరుగుతోంది.చంద్రబాబు ప్రకటించిన రంజాన్ తోఫా,దుల్హన్ ఆగిపోయింది.ముస్లింలు నిజాయితీపరులు. ముస్లింలకు అండగా ఉంటా.రాజంపేట నియోజకవర్గంలో ఉన్న 50 ఈద్గాలు దారుణ పరిస్థితుల్లో ఉన్నాయి.రాజంపేట నియోజకవర్గం లో 50 ఈద్గాలు దత్తత తీసుకుంటా. మన్నూరు ఈద్గాకు 10 లక్షలు విరాళం అందిస్తున్నా.ఉపాధి కోసం అరబ్ దేశాలకు వెళ్లిన యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తాం.రాజంపేట లో ఒక మెడికల్ కాలేజీ లేదు.రాజంపేట లో ఎలాంటి అభివృద్ధి లేదు.రాజంపేట లో ఎలాంటి పరిశ్రమలు లేవు.పారిశ్రామికంగా రాజంపేట ను అభివృద్ధి చేస్తా. ఇక్కడి యువత అరబ్ దేశాలకు వెళ్ళకుండా ఉపాధి అవకాశాలు కల్పిస్తాం.అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 2 సంవత్సరాల గడిచినా ఇంతవరకు నిర్మాణం చేపట్టలేదు అన్నారు ఈ కార్యక్రమం లో ముస్లిం సోదరులు భారీ ఏ తున్న పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**పెద్దతిప్పసముద్రం,మేజర్ న్యూస్:** పెద్దతిప్ప సముద్రం మండలంలోని కందుకూరు సమీపంలో శనివారం రాత్రి ములకలచెరువు నల్ల గుట్టకు చెందిన కే సుకుర్ కుమారుడు కే.ఫయాజ్ (23)బి. కొత్తకోటలోని ఓ ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలో విధులు నిర్వహిస్తూ విధి నిర్వహణలో భాగంగా ద్విచక్ర వాహనంపై అగ్రహారం వెళ్లి తిరిగి వస్తుండగా ద్విచక్ర వాహనం అదుపుతప్పి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు గమనించి108 వాహనంలో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు.

అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారని, ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై రవీంద్ర తెలిపారు.

## ఆర్కేవ్యాలీలో థింక్ క్లీన్..యూజ్ బిన్




**వేంపల్లె మేజర్ న్యూస్:** ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో థింక్ క్లీన్..యూజ్ బిన్ అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఆదివారం ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ జె.దీప్తి, డాక్టర్ ఏ.బిన్ని ఆధ్వర్యంలో దాదాపు 700 మంది విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యర్థ, చేత్త, చేదారాన్ని తొలగించి డస్ట్ బిన్ లను ఉపయోగించాలని సూచించారు. అంతేకాకుండా ఆరోగ్యంగా ఉండాలంటే పరిసర ప్రాంతాల్లోని చెత్తాచెదారాన్ని తొలగించాలని కోరారు. అలాగే పచ్చని వాతావరణం ఏర్పాటుకు మొక్కలు నాటి పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు లబ్ధిదారుల మద్దతు



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** లక్కిరెడ్డిపల్లి మహిళా శిశు సంక్షేమ ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్వాడీలు కొనసాగిస్తున్న 6 వా రోజు సమ్మె కార్యక్రమానికి లబ్ధిదారులు, చిన్నపిల్లలు తల్లులు విచ్చేసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా చిన్న పిల్లలు తల్లులు మాట్లాడుతూ అంగన్వాడి సేవలు వెలకట్టలేనివని, గ్రామీణ ప్రాంతాల్లో కూలి పని చేసుకునే వారు చిన్నపిల్లలను అంగన్వాడి కేంద్రాలలో వదిలి వెళితే వారి ఆలనా పాలన ఉదయం నుండి సాయంత్రం వరకు అంగన్వాడీలు చూస్తారు.సమాజంలో వారు చేస్తున్న సేవలు అమోఘం అన్నారు. అంగన్వాడీల న్యాయమైన కోర్కెలు ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని అంగన్వాడీలు కేంద్రాలలో ఉంటేనే తమ పిల్లలను కేంద్రాలకి పంపుతాము అని లేకుంటే పంపమని తల్లులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్షురాలు సుకుమారి, ప్రాజెక్టు కార్యదర్శి ఓబులమ్మ, సెక్టార్ లీడర్ రుక్మిణి, ప్రభావతి, లక్ష్మీదేవి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో పలువురు చేరిక



**రాయచోటి, మేజర్ న్యూస్:**కాంగ్రెస్ పార్టీ లో ఎవరైనా సరే చేరవచ్చు. చేర్పించవచ్చు.చేరడం, చేర్పించడం గప్పకాదు. పార్టీ బలోపేతం చేయడమే మహా గొప్ప అని అన్నమయ్య డిసిసి అధ్యక్షుడు షేక్ అల్లాబకష్ అన్నారు. మదనపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నేత రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో, డిసిసి అధ్యక్షుడి సమక్షంలో, కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్ర,లో ఆయన చేసిన ప్రసంగాల పట్ల, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక పాలన పై పోరాడుతున్న తీరుచూసి ఆకర్షితులైన సయ్యద్ సమీర్, మహమ్మద్ సలాం, మహమ్మద్ సమీ, మహమ్మద్ భాష, ఇమ్రాన్, సుభాష్ , మోహిద్దిన్‌లు ఆదివారం కాంగ్రెస్ పార్టీ లో చేరారు. సాధారణంగా వీరికి జిల్లా అధ్యక్షుడు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పని చేస్తూ రాహుల్ గాంధీని ప్రధాని చేసి దేశాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి నాయకులు డాక్టర్ ఎస్.కె భాషా, షేక్ మహమ్మద్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రలకోసం వెళ్లి నీట మునిగిబాలుడు మృతి



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** మదనపల్లి మండలం సిటిఎం చెంచులక్ష్మి కాలనీలో శనివారం అదృశ్యమైన బాలుడు ఆదివారం శవమైతెలాడు. ఎందుకు సంబంధించి మృతుని కుటుంబ సభ్యులు తాలూకా పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మదనపల్లి మండలం చిన్న తిప్ప సముద్రం గ్రామం లోని చెంచు లక్ష్మీ కాలనీకి చెందిన నాగరాజు కుమారుడు ముకుంద తేజ(06) శనివారం స్థానికంగా ఉన్న ఓ చెరువుకు చేపల వేటకు వెళ్లేందుకు సహచరులతో కలిసి వెళ్ళాడు. కాలానికి సమీపంలో ఉన్న ఒక్కోనేటి వద్ద చేపల కోసం ఎర్రలను వెతికే క్రమంలో ప్రమాదవశాత్తు కోనేటి నీటిలో మునిగి గల్లంతయ్యాడు. ఆ సమయంలో సహచరులు ఎవరు గమనించక పోవడంతో బాలుడు నీట మునిగి మృత్యువాత పడ్డాడు. అయితే బాలుడు ముకుంద తేజ అదృశ్యమై చీకటి పడ్డాక కూడా శనివారం రాత్రి ఇంటికి రాకపోవడంతో బాలుని తల్లిదండ్రులు మదనపల్లి తాలూకా పోలీసులను ఆశ్రయించి సిఐ ఎం.శేఖర్ కు ఫిర్యాదు చేశారు. స్పందించిన సీఐ బాలుని ఆచూకీ తెలపాలని వివిధ వాట్సాప్ గ్రూపులలో బాలుని ఫొటోస్ ఫార్వర్డ్ చేయడం జరిగింది. అయితే ఆదివారం మధ్యాహ్నం చెంచులక్ష్మి కాలనీలోని కోనేటి నీటిలో ముకుంద తేజ మృతదేహం తెలడం గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు వారు వెళ్లి వెంటనే మృతదేహాన్ని వెలికి తీసి పోలీసులకు సమాచారం అందించారు. స్పందించిన సీఐ మృతదేహానికి పంచినామా నిర్వహించి పోస్టు మార్టం కోసం మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మార్చురికి తరలించి కేసు నమోదు అనంతరం దర్యాప్తు చేస్తున్నారు.

# మోడీ పాలనలో ప్రమాదంలో భారతదేశం

### ఏపీసిసి మైనార్టీ ఉపాధ్యక్షుడు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజం



**కడప సెవెన్ రోడ్స్ మేజర్ న్యూస్ :** అసమర్ధ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వ పాలనలో భారతదేశం పెను ప్రమాదంలో పడిందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ విభాగపు ఉపాధ్యక్షుడు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజమెత్తారు. కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేవలం ఈవీఎంల అంకెల గారడీతో అధికారం చాలా ఇస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్యం లౌకిక వాదం శాంతి భద్రతలు మతసామరస్యం సోదర భావం వంటి అత్యున్నత భారత రాజ్యాంగ విలువలను అనునిత్యం ఖూనీ చేస్తూ మత విద్వేష పరిపాలన కొనసాగిస్తుందని విమర్శించారు. ఇటీవల లోక్సభలో కొందరు వ్యక్తులు జొరబడి, దేశ అత్యున్నత చట్టసభల విధులకు భంగం కలిగించడమే కాకుండా సభ్యులను భయభ్రాంతులకు గురి చేయడం శోచనీయమన్నారు. పార్లమెంటు భద్రతా వలయాన్ని ఛేదించి అగంతకులు లోనికి ప్రవేశించి అలజడి సృష్టించడాన్ని తీవ్రంగాఖండిస్తున్నామన్నారు. ఈ అమానుష ఘటన జరిగిన రోజు నుండి ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర హోం మంత్రి అమిత్ షా సభలకు హాజరు కాకుండా ప్రభుత్వం నుండి దేశభద్రత పార్లమెంటు భద్రతపై సమాధానం చెప్పకుండా తప్పించుకు తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు ఇలాంటి పిరికి పాలకులు దేశానికి అవసరం లేదన్నారు. ఇటీవల కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్వర్గీయ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ పై అబద్ధాలు వల్లిస్తూ మాట్లాడటం దారుణమన్నారు. జమ్మూ కాశ్మీర్లో ఉగ్రవాదం అణచివేసామని , ఆర్టికల్ 370 రద్దు చేశామని జబ్బలు చరుస్తూ, కనుబొమ్మలు ఎగరేస్తూ నియంతలా వ్యవహరించిన హోం మంత్రి అమిత్ షా లోక్సభపై జరిగిన అమానుష కాండకు సమాధానము ఇవ్వలేకపోతున్నాడని దుయ్య బట్టారు. దేశంలో ప్రజల మధ్య మత చిచ్చు పెడుతూ, విద్వేష పాలన కొనసా గిస్తున్నారని ఆరోపించారు. అంతే కాకుండా బిజెపి ప్రభుత్వమే అరాచకం సృష్టిస్తూ ప్రజల దృష్టిని మరల్చుడానికి కుట్రలు చేస్తుందని ఆరోపించారు. నిరుద్యోగులను కోట్ల సంఖ్యలో పెంచేశారని, దేశంలో పేదరికం పెరిగిపో తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగాన్ని పెంచి పోషించి నరక పాలన కొనసాగిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వ హయాంలో దేశాన్ని విధ్వంశం చేస్తున్నారన్నారు. నరేంద్ర మోడీ మత విద్వేష పాలనలో అధిక ధరలు దారిద్యం, పేదరికం, నిరు ద్యోగం, ఆకలి చావులు, మహిళలపై అత్యాచారాలు, రైతుల ఆత్మహత్యలు వంటి భయానక సమస్యల ను పరిష్కరించడంలో బీజేపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. వాటి నుండి ప్రజల దృష్టిని మరల్చ డానికి ముస్లిం మైనార్టీలపై దాడులు చేయిస్తూ, మతం పేరిట దళితులు, క్రైస్తవులను అంతమొందించేందుకు ఆర్ఎస్ఎస్ దాని మూక సంస్థలు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. భారత రాజ్యాంగాన్ని అటకెక్కించి కేవలం మత ఫాసిస్టు ఆర్ఎస్ఎస్ దాని మూక సంస్థలకు అండగా నిలుస్తున్న బిజెపి ప్రభుత్వం, చట్టసభలను కూడా కాపాడుకోలేని అత్యంత హీనస్థితికి దిగజారింది విమ ర్శించారు. అధికారం కట్టబెట్టిన ప్రజలపై దుర్మార్గపు పాలన సాగిస్తూ, ప్రశ్నించే వారిని అపద్దపు కేసులతో జైలుకు పంపిస్తున్నా రవి ఆవేదన వ్యక్తం చేశారు. లోక్సభ లో అలజడి సృష్టించిన అగంతకుల వారి మద్దతుదారుల నినాదాలు కూడా నరేంద్ర మోడీ, అమిత్ షా నియంతృత్వం పైనే నినదించడం గమనార్హమన్నారు . దేశంలో ప్రజలపై బిజెపి ప్రభుత్వం అంతర్యుద్ధం కొన సాగిస్తోందని ధ్వజమెత్తారు. లోక్సభలో జరిగిన ఈ అమానుష ఘటన, భద్రత డొల్లతనం పై ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా నిరంకుశత్వం, అహంకారానికి నిదర్శనం మన్నారు. చట్టసభలకు ఎన్నికైన సభ్యులను కాపాడలేని దద్దమ్మగా మోడీ, అమిత్ షా మిగిలిపోయారన్నారు. ఈ సమావేశంలో పిసిసి కార్యదర్శి మోపురి వెంకటరమణారెడ్డి, మాజీ కార్పొరేటర్ రహమతుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# 2024 ప్రొద్దుటూరులో టిడిపి జెండా విజయకేతనం తద్యం

### – టిడిపి ఇంచార్జి ప్రవీణ్ రెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్న్యూస్ :** 2024లో ప్రొద్దుటూరులో టిడిపి జెండాను విజయకేతనం తద్యం అని టిడిపి ఇంచార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక టిబి రోడ్డు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరులో టిడిపి తరపున పోటీ చేయబోయేది తానేనన్నారు. ఎమ్మెల్యే రాచమల్లు వేల కోట్ల డబ్బు సంపాదన మత్తులో దౌర్జన్యం అజెండాగా పెట్టుకున్నాడని విమర్శించారు. బీసీ మహిళా ఎస్సై హైమావతి పై జరిగిన దాడి జరిగితే ఇంత వరకు నిందితులను పట్టుకోలేదని, సాటి ఎస్సై మహిళ పై దాడి చేస్తే పోలీసులు ఏమి చేస్తున్నారో తెలియడం లేదన్నారు. అధికార పార్టీ నాయకులు ఇంతవరకు ఈ సంఘటనను ఖండించలేదో తెలపాలన్నారు. ఇర్ఫాన్ అసమ్మతి వర్గాన్ని పత్రికీ డిన్నర్ ఇస్తే, ఎమ్మెల్యే రాచమల్లు అనుచరులు కౌన్సిలర్ లు ఆంధ్రజ్యోతి కార్యాలయం దగ్గర నిరసన ధర్నా చేయటం ఏమిటన్నారు. ఇర్ఫాన్ తో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేయించి ఖండించాల్సిన విషయంలో ధర్నా చేయటం హేయమైన చర్య అన్నారు. ఎమ్మెల్యే రాచమల్లు పత్రికా స్వేచ్ఛను హరిస్తున్నారన్నారు.



రాచమల్లు వల్ల ప్రొద్దుటూరులో శాంతియుత వాతావరణం హరించిందన్నారు. వైసీపీ నాయకుల మాటలు విని పోలీసులు తప్పుడు కేసులు బనాయించి స్టేషన్ కు పిలిస్తే తానే స్వయంగా స్టేషన్ దగ్గర ధర్నా చేస్తానని తెలిపారు.

# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి

**పోరుమామిళ్ల మేజర్న్యూస్ :** పోరుమామిళ్ల మండలం పులివీడు గ్రామపంచాయతీ పుల్లీవీడు గ్రామ నివాసి అయిన కీర్తిశేషులు చెరుకూరి పెద్ద ఫకీరయ్య కుమారుడు చెరుకూరి బాబా ఫక్రుద్దీన్ అలియాస్ బుజ్జి నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి హాజరయ్యారు. డి సి గోవింద్ రెడ్డిని పులివీడు మెయిన్ రోడ్డునుండిబ్యాండ్మేళాలతో,తప్పెట్లతో, బానసంచా పేలుస్తూ భారీగా ఊరేగింపు నిర్వహించారు. బుజ్జి కుటుంబం వృత్తిరీత్యా అమెరికాలో స్థిరపడి సొంత ఊరైన పులివీడులో నూతనంగా ఇల్లు నిర్మించాడు. అనంతరం బుజ్జి కుటుంబ సభ్యులు ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డిని మరియు మండల ఉపాధ్యక్షులు సీఎం భాష, రంగసముద్రం గ్రామపంచాయతీ సర్పంచ్ చిత్త రవి ప్రకాష్ రెడ్డిని ఘనంగా సన్మానించడం జరిగింది. పసందైన విందును బుజ్జి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పుల్లీవీడు గ్రామపంచాయతీ సర్పంచ్ రఘునాథరెడ్డి, మాజీ మండలఅధ్యక్షులుపోతుగంటిబాలయ్య,మండలకోఆప్షన్నెంబర్ అల్లా, పోరుమామిళ్లపంచాయతీవైస్ప్రెసిడెంట్రాళ్లపల్లి రవికుమార్, హబీబ్ భాష, బట్టు కాశయ్య, పోతుగంటి మహమ్మద్ రఫీ, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ కోదండ రామస్వామి వారి విగ్రహ ప్రతిష్ట....



**ములకలచెరువు,మేజర్న్యూస్ :** ములకలచెరువు మండలంలోని కోనేటివారిపల్లి గ్రామంలో ఆదివారం వేద పండితులచే సూర్యోదయాత్పూర్వం సుప్రభాతం, ఉషఃకాలపూజ ఉ 5-6 గం"మధ్య శుభ ధనుర్ లగ్నమందు శ్రీ స్వామివారి మూల విగ్రహ ప్రతిష్ఠ, కళాన్యాస హోమము, హోమము, నేత్రోన్మీళనము, ప్రాణ ప్రతిష్ఠ, గోదర్శనము, జ్వాలా దర్శనము, అజ్య ప్రాశనము, కూష్మాండబలి, బలిహరణము, మహాకుంభాభిషేకము, పూర్ణాహుతి, మహానైవేధ్యము, నీరాజనము, మంత్రపుష్పము, శ్రీ స్వామివారి కళ్యాణము మహామంగళహారతి, తీర్థ ప్రసాదవినియోగము. ఋత్వీక్ఆచార్యసన్మానంసంభావణతదుపరి అన్నదానము, రాత్రికి పండరిభజన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కోనేటివారిపల్లి పంచాయతీ గ్రామ ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మదూరు వారి వివాహ వేడుకలలో వైసిపి నాయకులు

### నూతన వధూవరులను ఆశీర్వదించిన వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ :** పులివెందుల లోని వి జే గార్డెన్స్ ఫంక్షన్ నందు జరిగిన మదూరు వారి వివాహ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ వివాహ వేడుకలకు ముఖ్య అతిథులుగా వైకాపా నాయకులు పులివెందుల మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి , మరియు ఛైర్మెన్ వరప్రసాద్ , రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి లు హాజరు అయ్యి నూతన వధూవరులను నిండు నూరేళ్లుఆయురారోగ్యాలతోసుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వచనాలు అందించారు. కార్యక్రమంలో నూర్ బాషా సంఘం అధ్యక్షులు రసూల్ ,బంధుమిత్రులుశ్రేయోభిలాషులు, హాజరు కావడం జరిగింది.

# రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నందలూరు మండలంఅధ్యక్షుడిగా షేక్ మహమ్మద్ షఫీవుల్లా



**నందలూరు, మేజర్న్యూస్ :** రాష్ట్ర ఉపాధ్యా యసంఘం ఆంధ్రప్రదేశ్ రాజం పేట రీజియన్ సమావేశంలో నందలూరు మండలంఅధ్యక్షుడిగాషేక్మ హమ్మద్షఫీ వుల్లా ప్రధాన కార్యదర్శి గాలీలా కృష్ణయ్య ఆర్థిక కార్య దర్శిగా మార్కండేయరెడ్డిఎన్నికైనట్లురాష్ట్రకౌన్సిలర్అల్లంఅశోక్ కుమార్ తెలిపారు

# వెంకటరమణుడికి పుష్పయాగం



**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల శ్రీ పద్మావతి కళ్యాణ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామిఆలయంలో ధనుర్మాసాని పురస్కరించుకొని ఆదివారం వెంకటరమణుడికి పుష్ప యాగాన్ని ఆలయ పండితులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లోభాగంగా పవిత్రమైన ధనుర్మాసం సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఉదయాస్తమాన ధనుర్మాస ఆరాధన పంచామృత అభిషేకం, సహస్ర నామార్చన, తోమాల సేవ, బిల్వపత్రాలతో సహస్రనామార్చన, ప్రాతక్కాల ఆరాధన, తులసి ఆకులతో 108 నామ పారాయణ, తదితర పూజా కార్యక్రమాలను వేద పండితులు ఆలయ నిర్వహకుల ఆధ్వర్యంలో శ్రీవారి పుష్పయాగాన్ని శాస్త్రోత్తంగా సాంప్రదాయంగా గోవింద నామస్మరణతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుష్పయాగ పూజ కార్యక్రమానికి హాజరైనటువంటి భక్త జనానికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# గుండాల రాఘవేంద్ర వివాహ నిశ్చితార్థం వేడుకల్లో టీటీడీ నేత సుగవాసి ప్రసాద్ బాబు

**రాయచోటి మేజర్న్యూస్:** రాయచోటి పట్టణం వాస్తవ్యులు గుండాల రాఘవేంద్ర వివాహ నిశ్చితార్థం బద్వేల్ రాఘవేంద్ర కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన కార్యక్రమానికి మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మన్నేరు రామాంజి, బడిశెట్టి రవి, రాజశేఖర్, రాజా, సతీష్ రెడ్డి రాయచోటి నుండి పలువురు ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొని వేరువేరుగా శుభాకాంక్షలు తెలియజేశారు.





## అంగన్వాడీలపై ఉక్కుపాదం మోపుతున్న సీఎం జగన్

**- మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ ఆగ్రహం**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** తమ న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీలు నిరవధిక సమ్మెకు దిగిన సంగతి విధితమే.ఈ సమ్మెకు ఆదివారం మదనపల్లి మాజీ శాసనసభ్యులు,నియోజకవర్గ ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ మద్ధతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించమని ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం చేస్తున్న అంగన్వాడిలపై కక్ష గట్టి ఉక్కుపాదం మోపడం జగన్ రెడ్డి నిరంకుశ,పెట్టుబడిదారీ విధానాలకు నిదర్శనమని విమర్శించారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మీ డిమాండ్లను పరిష్కరిస్తామని మా సంపూర్ణ మద్దతు మీకు ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి నియోజకవర్గ యువ నాయకులు దొమ్మలపాటి యశశ్వి రాజ్,దొమ్మలపాటి చాణక్య తేజ్,మండల అద్యక్షులు దేవరింటి శ్రీనివాసులు,కత్తి లక్ష్మన్న,మేకల రెడ్డి శేకర్,రఘునాథ్ నాయుడు,మధుసూధన్ రెడ్డి,చల్లా శ్రీనివాసులు,కత్తి అరుణ్,కార్తిక్, చంద్రశేఖర్, సోమశేఖర్,దాదు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తట్టివారిపల్లిలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

**- స్వాగతం పలికిన సర్పంచ్ సిద్ధల దీపా వేమారెడ్డి**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మండలంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్విరామంగా సాగుతోంది.ఇందులో భాగంగా ఆదివారం మండలంలోని కొండమరిపల్లి-2 (తట్టివారిపల్లి) గ్రామపంచాయతీలలో సంకల్పయాత్ర నిర్వహించడం జరిగింది.ఈ రథానికి మండల విస్తరణ అధికారి వెంకట సుబ్బయ్య,మండల స్థాయి అధికారులు,పంచాయితీ కార్యదర్శి రవీంద్ర నాయక్,గ్రామ సచివాలయ సిబ్బంది,ప్రజాప్రతినిధులు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వాగత కమిటీ వారిచే ఆహ్వానం పలికారు.సర్పంచ్ దీపా వేమారెడ్డి,వార్డ్ మెంబెర్స్,ఇతర ప్రజాప్రతినిధులు మరియు ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారతదేశాన్ని 2047 సంవత్సరానికి ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా నిలపాలనే ఉద్దేశంతో ప్రజలకు ఇచ్చిన సందేశాన్ని,ప్రతిజ్ఞను కార్యక్రమంలో పాల్గొన్న అందరూ సంకల్ప ప్రతిజ్ఞ చేశారు.తమతమ శాఖల ద్వారా కేంద్ర ప్రభుత్వం ఏ విధంగా ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తున్నది ఆయా శాఖలకు చెందిన అధికారులు ప్రజలకు వివరించారు.ఉజ్వల పథకం క్రింద గ్యాస్ స్టవ్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొని, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి వారికి బహుమతులు అందచేశారు.వైద్య శాఖ వారిచే మెడికల్ క్యాంపు,అయుష్మాన్ భారత్ కార్డ్స్ పంపిణీ చేయడం జరిగింది.సతత్ కృషి ఆక్టివిటీలో భాగంగా వ్యవసాయంలో డ్రోన్ ఫ్లై విధానమును అందరూ రైతులకు చూపించారు.మై భారత్ వాలంటీర్ రిజిస్ట్రేషనులో భాగంగా అందరూ గ్రామ వాలంటీర్లకు,యువతను రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది.

## నేడు జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం తాత్కాలిక రద్దు



**రాయచోటి టౌన్, మేజర్ న్యూస్ :** నేడు రాష్ట్ర వ్యాప్తంగా జరుగనున్న వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కొత్త హెల్త్ కార్డ్ల పంపిణీని ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్గా పంపిణీ కార్యక్రమాన్ని వర్చువల్ గా ప్రారంభించనున్న సందర్భంగా ఈ రోజు సోమవారం జరుగవలసిన జగనన్నకు చెబుదాం -స్పందన ప్రజా సమస్యల అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి స్పందన ఫిర్యాదులను సమర్పించేందుకు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్కు రావద్దని ఈ ప్రకటనలో తెలిపారు.

## వికలాంగులనేత రఘునాథరెడ్డికి విశిష్ట పురస్కారం





**పులివెందుల మేజర్ న్యూస్:** విజయవాడ లోని తాడేపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్రకార్యాలయ ఆవరణలో వైయస్సార్సీపి దివ్యాంగుల విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ కార్యక్ర మంలో రాష్ట్రంలో దివ్యాంగులసంక్షేమం కోసం కృషి చేస్తున కొంతమంది నాయకులకు ప్రముఖుల చేతులమీదుగా ఘనంగా సన్మానంచేసి,విశిష్ట పురస్కారాలు అందజేయడం జరిగింది. వైయస్సార్ జిల్లా పులివెందుల నియోజకవర్గంలో వికలాంగుల సంక్షేమంకోసం గత మూడుద శాబ్దాలుగా కృషిచేస్తున్న ఏపీ దివ్యాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి చేసిన సేవలకు గుర్తింపుగా రాష్ట్రవ్యాప్తంగా తరలివచ్చిన దివ్యాంగుల సమక్షంలో శాసనమండలి సభ్యురాలు పోతుల సునీత చేతులమీదుగా ఆయనను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి, విశిష్ట పురస్కారం అందయడం జరిగింది. వికలాంగులనేత రఘునాథ రెడ్డికి విశిష్ట పురస్కారం అందుకున్న శుభసందర్భంగా వికలాంగుల నెట్వర్క్ నాయకులు, స్వచ్ఛందసేవకులు హర్షం వ్యక్తంచేశారు. వికలాంగుల విభాగం రాష్ట్రఅధ్యక్షులు బందెల కిరణ్ రాజ్ , వైయస్సార్సీపి గ్రీవెన్స్ సెల్ విభాగం రాష్ట్ర చైర్మన్ అంకంరాజు నారాయణమూర్తి, వైయస్సార్సీపి రైతువిభాగం అధ్యక్షులు నాగిరెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు గీత, వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ప్రతిష్టను జయప్రదం చేసిన సర్పంచ్ చలపతి

**- నక్కలదిన్నె నుండి వై జంక్షన్ వరకు భారీ స్కూటర్ ర్యాలీ**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** పట్టణంలో ఆదివారం జరిగిన శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి పెద్దఎత్తున విజయవంతం చేశారు. శ్రీకృష్ణదేవ రాయల విగ్రహ ప్రతిష్టను పురస్కరించుకొని స్థానిక నక్కలదిన్నె నుండి శ్రీకృష్ణదేవరాయల విగ్రహం నెలకొల్పిన వై జంక్షన్ వరకు సర్పంచ్ చలపతి ఆధ్వర్యంలో భారీ స్కూటర్ర్యాలీ నిర్వహించారు. మార్గమధ్యం లోని బెంగళూరు రోడ్డు,అనిబిసెంట్ సర్కిల్,బెంగళూరు బస్టాండ్ టౌన్ బ్యాంక్ సర్కిల్,నిమ్మనపల్లి సర్కిల్,మున్సిపాలిటీ బోర్డు,వై జంక్షన్ వద్ద భారీ ఎత్తున టపాకాయలు పేల్చి సంబరాలు పెద్ద ఎత్తున జరుపుకు న్నారు. బైక్ ర్యాలీలో వెళ్లిన సర్పంచ్ చలపతి జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ,కేరింతలు కొట్టారు.భారీ బైక్ ర్యాలీగా శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ఏర్పాటు సభాస్థలికి చేరుకోవడంతో అక్కడున్న బలిజ సంఘం నాయకులు సంతోషాన్ని వ్యక్తపరిచారు. అక్కడ శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి సర్పంచ్ చలపతి పూలమాలవేసి నివాళులర్పించారు.తరువాత ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా చలపతి బాగున్నావా అంటూ మంత్రి ఆత్మీయంగా పలకరించారు. తరువాత విగ్రహ ఏర్పాటుకు రూ 1.25 లక్షలు విరాళం అందించి,ఈ కార్యక్రమాన్ని పెద్దఎత్తున విజయవంతం చేసినందుకు బలిజ సంఘం నాయకులు చలపతిని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పలువురు బలిజ సంఘం నాయకులు పాల్గొన్నారు.

### సప్తగిరి మెడికల్ కాలేజీ రీసెర్చ్ సెంటర్ సూపర్ స్పెషాలిటీ వైద్యశాల వారి ఆధ్వర్యంలో

## మదనపల్లిలో ఉచిత మెడికల్ క్యాంపు

**మదనపల్లి, మేజర్న్యూస్:**మదనపల్లి పట్టణం లోని రాయలసీమ అకాడమీ మైదానం లో వెలవిషర్స్ కమిటీ అధ్యక్షతన సప్తగిరి మెడికల్ కాలేజీ రీసెర్చ్ సెంటర్ సూపర్ స్పెషాలిటీ వైద్యశాల బెంగళూరు వారి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు ఘనంగా జరిగింది . సప్తగిరి మెడికల్ కాలేజీ రీసెర్చ్ సెంటర్ సూపర్ స్పెషాలిటీ వైద్యశాల వారికి ధన్యవాదములు తెలుపుతూ ఇక ముందుకు కూడా మెడికల్ క్యాంపులు సామాజిక సేవలు కొనసాగిస్థామని సేవలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు సప్తగిరి మెడికల్ కాలేజీ రీసెర్చ్ సెంటర్ సూపర్ స్పెషాలిటీ వైద్యశాల బెంగళూరు వైద్యులు మరియు మేనేజర్.ఆలూర్ శేఖర్, జయవర్ధన్ గౌడ్ తదితరులు మాట్లాడుతూ అన్ని రకాల శస్త్ర చికిత్సలు ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశ్రీ పథకం లో అందుబాటులో ఉన్నాయని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు దాదాపు 200 కు పైగా మదనపల్లి వాసులకు ఈసీజీ. ఎకోటెస్ట్.కార్డియా ఫిట్ నెస్ టెస్ట్ ఉచితంగా పరీక్షించారు ఈ కార్యక్రమం లో వెలవిషర్స్ కమిటీ తదితరులు పాల్గొన్నారు.





# జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి కావాలి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నట్లు ఏపి హజ్ కమిటీ డైరెక్టర్ మునీర్, ఎంపిటిసి కటిక చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం స్థానిక 6వ వార్డు తొట్టి వీధిలో జగనన్నే ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. గత నాలుగున్నరేళ్ల వైకాపా పాలనలో సంక్షేమ, అభివృద్ధిపై లబ్ధిదారులకు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి ఇంటి ముంగిటకే సంక్షేమ ఫలాలను అందించి, సిఎం జగన్ అండగా నిలిచారన్నారు. ఎలాంటి అవినీతికి తావివ్వకుండా, అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధే లక్ష్యంగా వైఎస్‌ఆర్‌సిపి పాలన అందిస్తున్నట్లు వెల్లడించారు. గత టిడిపి ప్రభుత్వం మాటలు తప్ప చేసిందేమి లేదన్నారు. సిఎం జగన్ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన హామీలే కాకుండా చెప్పని అనేక హామీలను అమలు చేశారన్నారు. జగనన్న చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి పట్ల టిడిపి నాయకులు అసూయ చెందుతూ.. వైకాపా పాలనపై బురదజల్లడమే లక్ష్యంగా, ప్రజలను మరోసారి మోసం చేసేందుకు, గ్రామాల్లో గడప గడపలో తిరుగుతున్నప్పుడు జగనన్న పాలన పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, దీంతో టిడిపి నాయకులకు మతి భ్రమించిందన్నారు. మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ప్రధాన కార్యదర్శి నిసార్ బాషా, వార్డు సభ్యులు బికారి, వెంకటేష్, సచివాలయ కన్వీనర్లు నసీమ్ బాషా, ఆది నారాయణ, గృహసారధులు అంజీ, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్లకు ఘన సత్కారం



**పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్ :** పులివెందుల పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలోస్థానిక పెన్షనర్ల భవనంలో సీనియర్ సర్వీస్ పెన్షనర్లకు ఆదివారం ఘనంగా సత్కరించడం జరిగింది. వాటిలో భాగంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 70,80, సంవత్సరాలు పూర్తి అయిన 22 మంది పెన్షనర్లకు పెన్షనర్లకు దినోత్సవ సందర్భంగా ప్రతి ఏడాది డిసెంబర్ 17వ తేదీన సీనియర్ సర్వీస్ పెన్షనర్లకు సన్మానం చేయడం ఆనవాయితీగా సత్కరించడం చేయడం జరుగుతుందని రిటైర్డ్ లెక్చరర్ రామసుబ్బారెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పెన్షనర్ల సంఘ అధ్యక్షుడు ఏవి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ పెన్షనర్లకు ఉన్నటువంటి సాధక బాధలను సమస్యల పరిష్కారానికి సంఘం చేస్తున్నటువంటి కృషిని సభ్యత నమోదు ఆవశ్యకత తదితర అంశాలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రామసుబ్బారెడ్డి ముఖ్య అతిథి రంగారెడ్డి మునిరెడ్డి డివి కొండారెడ్డి నారాయణరెడ్డి ఏవి రంగారెడ్డి శివరామిరెడ్డి సంఘ సభ్యులు సన్మాన గ్రహీతలు కుటుంబ సభ్యులు సన్నిహితులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ షర్మిల జన్మదిన వేడుకలు

**వేంపల్లె మేజర్ న్యూస్:** వైఎస్‌ఆర్‌టిపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో, వైకాపా బీసీ విభాగం కార్యదర్శి, ఎంపిటిసి భారతీ, ఏపిఎండిసి డైరెక్టర్ సల్మా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ అభిమాన నాయకురాలు షర్మిల పుట్టిన రోజు వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. అలాగే పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సాదక్ వలి, ఎంపిటిసిలు, సర్పంచులు, వైకాపా శ్రేణులు పాల్గొన్నారు.



# టీటీడీ ఆధ్వర్యంలో భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలకు అనూహ్య స్పందన



**రాయచోటి టౌన్, మేజర్‌న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్, అన్నమయ్య జిల్లా శాఖ ఆధ్వర్యంలో శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల నందు భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగినది. ఈ పోటీలలో దాదాపు 300 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఆరు ఏడు తరగతుల నుండి ప్రథమ బహుమతి వన్యశ్రీ, ద్వితీయ బహుమతిమనస్విని, తృతీయ బహుమతి తరుణిక 8, 9, తరగతుల నుండి ప్రథమ బహుమతి భరద్వాజ్, ద్వితీయ బహుమతి వంశిక, తృతీయ బహుమతి మేధా శ్రీ, అలాగే సంపూర్ణ భగవద్గీత 700 శ్లోకాలు జూనియర్ విభాగం, ప్రథమ బహుమతి తన్వి శ్రీ, ద్వితీయ బహుమతి మేధా శ్రీ, తృతీయ బహుమతి వంశిక సంపూర్ణ భగవద్గీత, సీనియర్ విభాగంలో ప్రథమ బహుమతి నాగజ్యోతి, ద్వితీయ బహుమతి నికిత గెలుచుకున్నారు. అలాగే ప్రత్యేక విభాగంలో జ్ఞాన దీపక్ సాయి, చందన, సాత్విక, పుష్పలత, లేఖ్య శ్రీ, హాసిని, ప్రోత్సాహక బహుమతులు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమానికి చిన్మయ మిషన్ సుజనా, కాలేజీ యాజమాన్యం సుధాకర్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. గీతా జయంతి పోటీలకు న్యాయ నిర్ణీతలుగా వెంకట సుబ్బారెడ్డి, దామోదర్ అమ్మ, నరసింహులు, రామ ముని రెడ్డి, చెన్న రాయలు, వేమయ్య, మహేశ్వరమ్మ, శ్రీదేవమ్మ వ్యవహరించారు.

# ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఓటమి భయంతోనే ఎమ్మెల్యే అభ్యర్థులను మార్పు

## – మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఓటమి భయంతోనే ఎమ్మెల్యే అభ్యర్థులను మార్పులు చేస్తున్నారని కడప పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం 80 మంది అభ్యర్థులను మారుస్తున్నారని ఇంత భారీ ఎత్తున మార్పు చేయడం వైసీపీ ప్రభుత్వం పతనానికి నిదర్శనమని స్పష్టం చేశారు. రెండు రకాల వ్యతిరేకత వైసీపీ ప్రభుత్వం లో ఉందని, ఈ వ్యతిరేకతతోనే ఈనాడు, ఆంధ్రజ్యోతి పై విమర్శలు చేస్తున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ వేరు, ఆంధ్రజ్యోతి, ఈనాడు వేరని, కానీ జగన్మోహన్ రెడ్డి సాక్షి టీవీ, పత్రిక ఒక్కటేనని గుర్తుంచుకోవాలన్నారు.వైసీపీ ఎమ్మెల్యేలు ఓడిపోతారనే భయంతోనే అభ్యర్థులను మార్చారని వివరించారు. వాస్తవాలు రాసిన ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికల ఆఫీస్ ల ఎదుట ధర్నాలు చేయడం ఏంటని ప్రశ్నించారు. పార్టీ కార్యక్రమాలకు డబ్బు ఖర్చు పెట్టవలసి వస్తుందని జగన్ బట్టన్ నొక్కే కార్యక్రమాలు చేస్తున్నాడని, ప్రజా ధనాన్ని జగన్ సొంత పార్టీ కార్యక్రమాలకు వాడుతున్నాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిల్ సీతారామిరెడ్డి, నాయకులు గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.




# ఎగువరామపురంలో ఉచిత వైద్య సేవలందించిన డాక్టర్ రాజశేఖర్ బృందం



**కలసపాడు మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని ఎగువ రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో డాక్టర్ రాజశేఖర్ వైద్య బృందం ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరం నందు గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన రోగులకు వ్యాధిగ్రస్తులకు వైద్యం పరిశీలించి ఎముకలు, కీళ్ళు, జబనరల్ మెడిసిన్, చిన్న పిల్లల, కంటి, దంత, ఫిజియోథెరపీ మొదలగు వైద్య విభాగాల నిపుణులు 450 మంది రోగులను పరిశీలించి 250 మందికి ఉచితంగా షుగర్ పరీక్షలు నిర్వహించారు. అందరికి ఉచితంగా మందులు పంపిణి చేయడము జరిగింది. చుట్టు ప్రక్కల మారుమూలగ్రామల ప్రజలు వైద్యశిబిరం లో ఉచిత సేవలు పొందారు. ఇందులో 60 మందిరి కంటి శుక్ల ఆపరేషన్లకు రెఫర్ చేయదము జరిగింది. ఎగువ రామాపురం తంబళ్లపల్లె గ్రామల ప్రజలు తమ గ్రామం నందు మొట్ట మొదటి సారిగా పెద్దవైద్యశిబిరాన్ని నిర్వహించడాన్ని గుర్తించి డా రాజశేఖర్‌ను అభినందించి శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డా రాజశేఖర్ మాట్లాడుతూ అత్యంత వెనుక బడిన బద్వేల్ నియోజకవర్గ మూరుముల గామలందు ప్రజలకోసం ఉచిత శిబిరాన్ని నిర్వహించానని , అన్ని వైద్య సేవలు డాక్టర్లచే మూరుముల గ్రామలందు ప్రజలకు వైద్యసేవలు అందించి తను పెట్టే ఆసుపత్రుల యందు చికిత్సను అందించడం లక్ష్యంగా, బద్వేల్ నియోజకవర్గంలోని ప్రతి మండలాలలో ఏర్పాటు చేస్తాను అని ఈ వైద్యశిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.




# సిర్డ్స్,ధాత్రి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో స్కాలర్షిప్స్ పంపిణీ

## – ముఖ్య అతిథిగా హాజరైన ఆర్డీవో ఎం.ఎస్.మురళి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** విద్యార్థులు తమకు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో ఎం.ఎస్.మురళి పేర్కొన్నారు. ఆదివారం మదనపల్లె పట్టణం శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు సోషియల్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ,సిర్డ్స్ (యూఎస్),ధాత్రి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు రూ.27,22,500 చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఆర్డీవో ఎం.ఎస్.మురళితోపాటు వెండి,బుల్లి తెర నటుడు నందకిషోర్,మదనపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి,సినీ డైరెక్టర్ డాక్టర్ కరుణాకర్ ఆరమడక,సిరికల్చర్ డైరెక్టర్ డాక్టర్ దీపా,ప్రజాకవి పోతపోలు రెడ్డెప్ప తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఎక్కడో విదేశాల్లో ఉంటూ తాము సంపాదించిన దానిలో కొంత పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న కొండవీటి విజయలక్ష్మికి,ఆ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తున్న సిర్డ్స్,ధాత్రి ఫౌండేషన్లను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు.ప్రతి ఏడాది లక్షలాది రూపాయలు పేద విద్యార్థుల కోసం ఖర్చు చేయడం శుభ పరిణామమన్నారు.స్కాలర్ షిప్స్ పొందిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వృధా కానివ్వకుండా అద్భుత ఫలితాలు సాధించాలని పిలుపునిచ్చారు.అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ సిర్డ్స్,ధాత్రి ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని కితాబునిచ్చారు. తమతోపాటు సమాజం బాగుండాలనే వారి సంకల్పం ఎంతో గొప్పదని కొనియాడారు.ఇంతటి బృహత్కర కార్యక్రమానికి తాను హాజరుకావడం ఆనందంగా ఉందన్నారు.అనంతరం సిర్డ్స్ సంస్థ ఆర్గనైజర్ హేమశేఖర్,ధాత్రి ఫౌండేషన్ వ్యవ స్థాపకులు డాక్టర్ స్వాతిలు మాట్లాడుతూ సొంత లాభం కొంత మానుకొని,పొరుగువారికి తోడుపడవోయ్‌అనేసూక్తినిఆదర్శంగా తీసుకొని నిస్వార్థమైన సేవలు చేస్తున్నామన్నారు.ఇందుకు సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలుతెలియజేస్తున్నామన్నారు.ఇందులో భాగంగా అతిథులకు ధాత్రి ఫౌండేషన్ నిర్వా హకులు చక్రపాణిలనుఘనంగాసన్మానించారు. కార్యక్రమంలోవిద్యార్థులువారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# గత వైభవాన్ని తలపించేలా మహాసభలు

– షేక్ హుస్సేన్ సత్యాగ్ని గౌరవాధ్యక్షులు, వైయస్సార్ జిల్లా రచయితల సంఘం



**కడప సెవెన్ రోడ్స్ మేజర్ న్యూస్ :** కడపజిల్లాలో గతంలో నిర్వహించిన మహాసభల వైభవాన్ని తలపించేలా 36 ఏళ్ల తరువాత డిసెంబర్,23,24 తేదీలలో కడప సభాభవనంలో వైయస్సార్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో మహాసభలు నిర్వహించనున్నట్లు సంఘం గౌరవాధ్యక్షులు షేక్ హుస్సేన్ సత్యాగ్ని అన్నారు. ఆదివారం సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో వైయస్సార్ జిల్లా రచయితల సంఘం కార్యవర్గ సభ్యుల సమావేశం నిర్వహించబడింది. కార్యక్రమంలో గౌర వాధ్యక్షులు షేక్ హుస్సేన్ సత్యాగ్ని మాట్లాడుతూ గతంలో మహా సభలు నిర్వహించినప్పుడు ఇతర ప్రాంతాల నుండి మహాకవులను, రచయితలను కడప గడపకు ఆహ్వానించారని ఆ వైభవాన్ని పునరావృతం చేసేలా మహాసభలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ప్రాచీన కవులు మొదలుకొని ఆధునిక కవుల వరకు తెలుగు భాషా సాహిత్యాలకు కడపజిల్లా ఎనలేని సేవ చేసిందని, తొలి శాసనం, తొలి ప్రబంధకర్త, పోతులూరి వీరబ్రహ్మం, వేమన వంటి మహామహులు పుట్టిన గడ్డ కడప అని అన్నారు. వైయస్సార్జిల్లా చరిత్ర, సంస్కృతి, సాహిత్యం, కళల వైభవాన్ని యువతకు చేరువ చేయాలనే సంకల్పంతో మహా సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యవర్గ సభ్యులంతా కలసి మహాసభల ఆహ్వాన పత్రికలను ఆవిష్కరిం చారు. అనంతరం డా.వెల్లాల వెంకటేశ్వరాచారి రచించిన, సోమిశెట్టి సరళ గానం చేసిన, బాబ్ స్టూడియో సంగీత సహకారంతో రూపొందించిన కడప వైభవాన్ని చాటే ఉద్దీపనగీతాన్ని కార్యవర్గ సభ్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు అలపర్తి పిచ్చయ్యచౌదరి, కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు డా.చింతకుంట శివారెడ్డి, కోశాధికారి డా.కొప్పోలు రెడ్డి శేఖరరెడ్డి, కార్యవర్గ సభ్యులు డా.వెల్లాల వెంకటేశ్వరాచారి, డా.పాలెం వేణుగోపాల్, డా.జి.వి. సాయిప్రసాద్, డా.అనుగూరు చంద్రశేఖరరెడ్డి, భూమిరెడ్డి స్వరూపరాణి, డా.ఎస్.రాజగోపాలరెడ్డి, డా.సురేష్ బాబు, డా.పొదిలి నాగరాజు, డా.కోడూరు స్వతంత్రబాబు పాల్గొన్నారు.

# ఆర్టీసీ గ్యారేజీలో క్షుణ్ణంగా పరిశీలించిన డిప్యూటీ చీఫ్ మెకానిక్



ఆర్టీసీ సిబ్బందికి సూచనలు ఇస్తున్న కడప డిప్యూటీ చీఫ్ మెకానిక్

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** ఏపీఎస్ఆర్టీసీ జమ్మలమడుగు డిపో గ్యారేజ్ ను కడప డిప్యూటీ చీఫ్ మెకానిక్ ఇంజనీర్ భాస్కర్ పరిశీలించారు ఆదివారంఏపీఎస్ఆర్టీసీ జమ్మలమడుగు డిపో గ్యారేజ్ ను కడప డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ భాస్కర్ గ్యారేజీలోని పలు సెక్షన్లకు సంబంధించిన రికార్డులను మరియు బస్సులను తనిఖీ చేయడం జరిగింది. అనంతరం గ్యారేజీలోని మెకానిక్ సిబ్బందితో మాట్లాడుతూ బస్సులను చాలా క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులు చెప్పినా 22 పాయింట్లు ప్రతి ఒక్క బస్సుకు చెక్ చేసి ప్రయాణికులకు మెరుగైన బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు .ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ పివి ప్రవీణ్ గ్యారేజీ ఏ ఎమ్ ఎఫ్ కంబగిరి స్వామి అధికారులు గ్యారేజీ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్ సలహా మండలి సభ్యుడుగా భాస్కర్ రెడ్డి

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండల బిజెపి అధ్యక్షుడు అయ్యగారు భాస్కర్ రెడ్డి భారత రైల్వే శాఖ గుంతకల్ డివిజన్ కురబలకోట మండల పరిధిలోని కురబలకోట రైల్వే స్టేషన్ సలహా మండలి సభ్యుడుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా రైల్వే గుంతకల్ డివిజన్ అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్ పి.రవి నుండి ఉత్తర్వులు అందినట్లు భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ దశాబ్దాలుగా భారతీయ జనతా పార్టీ అభివృద్ధి కోసం చేసిన సేవకు రైల్వే స్టేషన్ సలహా మండలి సభ్యులుగా ఎంపిక చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీ, పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా, రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురుందేశ్వరి, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు. తంబళ్లపల్లె లో బిజెపి అభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. భాస్కర్ రెడ్డి ఎంపికపై నాయకులు శంకర్ రెడ్డి, మగ్గాలు లక్ష్మయ్య, గాండ్ల సుబ్బయ్య, పిల్ల స్వామి నాయక్, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



రైల్వే స్టేషన్ సలహా మండలి సభ్యుడు భాస్కర్ రెడ్డి

# పర్వతనేనీ చంద్రశేఖర్ రెడ్డిని కలిసిన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సి కె

సి కె వెంకటనాథరెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** తూర్పు రాయలసీమ నెల్లూరు –ప్రకాశం – చిత్తూరు ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు పర్వతనేని చంద్ర శేఖర్ రెడ్డిని నెల్లూరు లోని ఆయన కార్యాలయం లో మర్యాద పూర్వకంగా వైఎస్ ఆర్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులివెందుల ప్రాంత వాసి సి కె వెంకట్‌నాథ్ రెడ్డి కలిసి ధనుర్మాసాన్ని పురస్కరించుకొని శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని అందించి దృశ్యాలువతో సత్కరించి కలవడం జరిగింది. వాటిలో భాగంగా వారితో పలు ఉపాధ్యాయ విషయాలను వారి దృష్టికి తీసుకువెళ్లి మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సికె చరణ్ కుమార్ రెడ్డి, ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రజాభిప్రాయ సేకరణ పుస్తకాల అందజేత



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి నివాసంలో ఆదివారం వైయస్సార్సీపి ప్రజాభిప్రాయ సేకరణ పుస్తకాలనుసచివాలయ కన్వీనర్లకు అందజేయడం జరిగింది .వాటిలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కి జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమానికి సంబంధించిన ప్రజాభిప్రాయ సేకరణ పుస్తకాలను ప్రశాంతి నగర్ సచివాలయం మరియు అంకాలమ్మ పేట సచివాలయం కన్వీనర్లు మున్సిపల్ ఇంచార్జి వై. ఎస్. మనోహర్ రెడ్డి చేతులకు అందజేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, జె.సిఎస్ ఇంచార్జి చంద్రమౌళి, కిషోర్ కౌన్సిలర్ కొండల్ రావు, కన్వీనర్లు మధు, శ్రీరంజన్, మోట రాజా, రమేష్, సుబ్బరత్నమ్మ, నాయకులు నాగరాజు, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# గర్ల్స్ హాస్టల్‌లో హెల్త్ చెకప్ కార్యక్రమం

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని అంకాములమ్మ పేటలోని బి.సి. సాంఘిక సంక్షేమ గర్ల్స్ హాస్టల్ నందు హెల్త్ చెకప్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినిలకు వైద్యాధికారులు ఆరోగ్యరీత్యా తీసుకోవలసినటువంటి జాగ్రత్తల పట్ల సూచనలు సలహాలు అందిస్తూ హెల్త్ చెకప్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 23వ వార్డు కౌన్సిలర్ కొండలరావు ,డాక్టర్ స్నేహ ప్రత్యూష, సుజాత నర్సు, సుందరమ్మ ఆశా వర్కర్ ,డాక్టర్ సి.బాల నారాయణరావు పి.ఆర్.ఓ ,పి ఆనందరావు సూపర్డెంట్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఉమెన్స్, హాస్టల్ వార్డెన్ కె నాగ సుబ్బమ్మ ,ఖాదర్ భాష, సంపత్ పాల్గొనడం జరిగింది.



# 21వ తిరుమల తిరుపతి పాదయాత్ర సందర్భంగా స్వాగతం పలికిన ఎమ్మెల్యే కొరముట్ల

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** తిరుపతి తిరుమల 21వ మహా పాదయాత్ర సందర్భంగా ఉమ్మడి జిల్లా జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి,కడప డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి లకు, రైల్వే కోడూరు ప్రధాన కూడలిలో శాసన సభ్యులు కొరముట్ల శ్రీనివాసులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి,పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమనవర్మ,ఉప సర్పంచ్ తోట శివ సాయి, చిట్వేల్ మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాస్ల రెడ్డి,పట్టణ అధ్యక్షుడు సి హెచ్ రమేష్, సుధాకర్ రాజు, సర్పంచ్ బుడిగి శివయ్య, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వాన్ని చాటుకున్న ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ వృద్ధులకు దుస్తుల పంపిణీ



**కాశినాయనా మేజర్‌న్యూస్ :** కాశి నాయన మండలంలోని ఆర్.సి.ఎం చర్చి విచారణ పరిధిలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన 130 మంది బడుగు బలహీన వర్గాలకు చెందిన నిరాశ్రయులకు అనారోగ్యంతో బాధపడుతున వృద్ధులకు ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్. గీత, తోమాస్ రెడ్డి చిత్తా దంపతులు క్రిస్మస్, నూతన సంవత్సరాలను పురస్కరించుకొని ఉచితంగా దుస్తులను పంపిణీ చేశారు. వీటిని సంస్థ ప్రతినిధులు జి. శ్రీకాంత్ రెడ్డి,ఎల్.ప్రసాద్రెడ్డి వృద్ధులకు అందజేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా వృద్ధులు పండుగ సంతోషంగా జరుపుకోవాలని ఉద్దేశంతో దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టామ న్నారు. ఈ కార్యక్రమంలో విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్‌జయరాజు గ్రామాల నుండి వచ్చిన వృద్ధులు హాజరైసంస్థవ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి మరెన్నో సంతో షకరమై నటువంటి కార్యక్రమాలు జరపడానికి మన సంస్థ ఎప్పుడూ కూడా ముందు ఉంటుందని అభాగ్యులకు అనాధలకు వృద్ధులకు నిరాశ్రయులకు అందరికీ కూడా సహాయ సహకారాలు అందించడంలో ఎల్లవేళల కృషి చేస్తామని హృదయపూర్వకంగా ప్రజలందరి సమక్షంలో వాగ్దానం చేయడం జరిగింది. తోటి గ్రామస్తులు ప్రజలు వృద్ధులు అందరూ కూడా ఈ సమస్త ఎప్పుడు కూడా బాగుండాలని మరెన్నో కార్యక్రమంలో ముందు ముందు చేయాలని మనవి చేసుకున్నారు



# అట్టడుగు వర్గాల అభివృద్దే తెలుగుదేశం పార్టీ లక్ష్యం



భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో ప్రచారం చేస్తున్న భూపేష్ రెడ్డి



గుర్రప్ప స్వామి సన్నిధిలో పూజ నిర్వహిస్తున్న దృశ్యం

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** అట్టడుగు వర్గాల అభివృద్ధి లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ముందుకు సాగుతుందని జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి అన్నారు ఆదివారం జమ్మల మడుగు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి చదిపిరాళ్ళ భూపేష్ రెడ్డి ఆదివారం సాయంత్రం గుర్రప్పకోన, నేలనూతల,లింగాపురం గ్రామాలలో బాబు ష్యూరిటి - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ముందుగా ఆయన గుర్రప్ప స్వామిని దర్శించుకుని అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ ఈ వైసీపీ పాలనలో బడుగు,బలహీన వర్గాల ప్రజలపైన దాడులు అధికమయ్యాయి అన్నారు.ఎప్పుడైనా బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడిన పార్టీ,వారికి రక్షణ కల్పిస్తూ వారు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే పేద బడుగు బలహీన వర్గాలకే కాకుండా ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని ప్రతి సంక్షేమ పథకం అంతా అన్నారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు భవిష్యతుకు గ్యారంటీ లో భాగంగా మహిళలకు సంవత్సరానికి 3 సిలిండర్లు మరియు ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500/- ,నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి,పిల్లలను స్కూల్స్ కు పంపే తల్లులకు ఒక్కొక్కరికి రూ.15000/- ,రైతులకు రూ. 20000/-, బీసీలకు రక్షణ చట్టం ఇలా సూపర్ సిక్స్‌పేరుతోమినీమేనిఫెస్టో విడుదల చేశా న్నారు.బడుగు బలహీనర్గాల ప్రజల అభివృద్ధిని ఆకాక్షించే తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తు పై ఓటు వేసి ఎమ్మెల్యే గా తనను చంద్రబాబుని ముఖ్య మంత్రిగా గెలిపించాలని కోరారు.ఈ కార్యక్ర మంలో రాష్ట్ర కార్యదర్శి రమణా రెడ్డి,రామయ్య, బాల గుర్రప్ప,బూత్ ఇం చార్జి వెంకటేష్ నాయక్, బాలసుబ్రమణ్యం,మహేంద్ర,గంగాధర్, నాగరాజు, హరి, రమ ణయ్య,వెంకట స్వామి నాయక్, బాలయ్య, తానా నాయక్,వెంకటేష్ నాయక్, బాలకృష్ణ నాయక్, రామ్మోహన్,రమేష్ నాయక్, గోపాల్ నాయక్, సుబ్బన్న నాయక్,క్లస్టర్ ఇంచార్జి రాజారెడ్డి,యూనిట్ ఇంచార్జి అంకాల్ పాల్గొన్నారు.

# అంగన్వాడీలపై ఉక్కుపాదం మోపుతున్న సీఎం జగన్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** తమ న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీలు నిరవధిక సమ్మెకు దిగిన సంగతి విధితమే.ఈ సమ్మెకు ఆదివారం మదనపల్లి మాజీ శాసనసభ్యులు,నియోజకవర్గ ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించమని ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం చేస్తున్న అంగన్వాడిలపై కక్ష గట్టి ఉక్కుపాదం మోపడం జగన్ రెడ్డి నిరం కుశ,పెట్టుబడిదారీ విధానాలకు నిదర్శనమని విమర్శించారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మీ డిమాండ్లను పరిష్కరిస్తామని మా సంపూర్ణ మద్దతు మీకు ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి నియోజకవర్గ యువ నాయకులు దొమ్మలపాటి యశశ్వి రాజ్,దొమ్మలపాటి చాణక్య తేజ్,మండల అద్యక్షులు దేవరింటి శ్రీనివాసులు,కత్తి లక్ష్మన్న,మేకల రెడ్డిశేకర్,రఘునాథ్‌నాయుడు,మధుసూధన్‌రెడ్డి,చల్లాశ్రీనివాసులు,కత్తి అరుణ్ కార్తిక్,చంద్రశేఖర్,సోమశేఖర్,దాదు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# యల్లటూరు శ్రీనివాస రాజు ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరికలు



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఉమ్మడి కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ అధ్యక్షులుపవన్‌కళ్యాణ్ ఆశయాలు ,సిద్ధాంతాలు నచ్చి ఉమ్మడి కడప జిల్లా రాజంపేట నియోజక వర్గంలోని నందలూరు,రాజంపేట మండలం లోని వివిధ పార్టీల నాయకులు రాజంపేట జనసేన పార్టీ నేత యల్లటూరు శ్రీనివాస రాజు ఆధ్వర్యంలో జనసేన పార్టీలో పలువురు ప్రముఖులు చేరారు. జనసేన పార్టీ నేత యల్లటూరు శ్రీనివాస రాజు రాజంపేట పట్టణం యల్లటూరు భవన్ జనసేన పార్టీ కార్యాలయం నందు వారికి జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజంపేట జనసేన పార్టీ నేత యల్లటూరు శ్రీనివాస రాజు మాట్లాడుతూ నందలూరు, రాజంపేట మండలాల నుంచి వివిధ పార్టీల నాయకులు జనసేన పార్టీకి మద్దతుగా వచ్చినందుకు వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తూ జనసేన పార్టీ గెలుపుకు కృషి చేయాలని కష్టపడ్డ ప్రతి ఒక్కరికి పార్టీలో తగిన స్థానం కల్పిస్తామని జనసేన బిటిడిపి అలియన్స్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే స్థానిక ప్రజల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని ప్రజలకి మీ ద్వారా నమ్మకం ,భరోసా ఇవ్వాలని తెలిపారు.కొత్తగా చేరిన వారిలో మాజీ జెడ్పీటీసీ యల్లటూరు శివరామరాజు, సీనియర్ నాయకులు శింగంశెట్టి నరేంద్ర,కాంగ్రెస్ పార్టీ నుంచి నాసిర్ ఖాన్,వైఎస్ఆర్సిపి నుంచి పత్తి నారాయణ, వైఎస్ఆర్సిపి నుంచి షేక్ సలీం,చిట్టే భాస్కర్ ,నార దాసు రామచంద్ర , ముస్లిం మైనారిటీ నాయకులు మహమ్మద్‌రఫీ,బుర్లకుంట గోపాలకృష్ణ ,వైఎస్సార్సీపీ నుంచి ఇటుకల రాజా చారి ,రాజ బోయిన గోవర్ధన్ ,చింతల శివకుమార్,సింగమల సాయిరాం ,ఎర్రా వాసుదేవ రావు ,కిరణ్ నందలూరు మండల జనసేన నాయకులు గురివి గారి వాసు,ప్రశాంత్ ,సిద్ధవటం మండలం జనసేన నాయకులు కొట్టే రాజేష్,పసుపులేటి కళ్యాణ్ ,ఆవుల రాజా,ఒంటిమిట్ట జనసేన పార్టీ నాయ కులు కట్టా మల్లి,సుధాకర్ ,జనసైనికులు ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

# శివ,ఆంజనేయస్వాముల విగ్రహ ప్రతిష్టలో దేవగుడి కుటుంబం



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** జమ్మలమడుగుమండలం ధర్మా పురం గ్రామంలో శివాలయం అభయ ఆంజనేయ స్వామిల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దేవ గుడి నారాయణ రెడ్డి ఆయన సతీమణి సరస్వతి పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిం చారు. అనంతరంమాజీఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి మాట్లా డుతూప్రతి ఒక్కరూఆయురారోగ్యాలతో చల్ల గా పంటలు పండిం చుకుని ఉండాలని కోరారు అలాగే ఆయన తనయుడు జమ్మల మడుగు నియోజవర్గంతెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బ రామిరెడ్డి ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# నరసాపురం గ్రామంలో కూలీల ఆటో బోల్తా ముగ్గురికి తీవ్ర గాయాలు





కాశినాయన మేజర్ న్యూస్ : కడప జిల్లా కాశి నాయన మండలం నరసాపురం గ్రామంలో ఘోర విషాదం చోటుచేసుకుంది నరసాపురం గ్రామానికి చెందిన వెంకటమ్మఅనబడే యువతీ కొందరు కూలీలు వారి యొక్క జీవన విధానాన్ని వారి యొక్క కుటుంబాన్ని పోషించుకోవడం కోసమే ప్రతి ప్రతిరోజు కూలి పని చేసుకునేవారరు రోజువారి లాగానే వారి యొక్క నర్సాపురం గ్రామంలో పని లేకపోవడం వలన ఆపి రెడ్డి పల్లె అనే ఊరికి వెళ్లాల్సి వచ్చింది అందరు కూలీలు కూడా ఆటోలో వెళుతుండగా ఆ గ్రామ సమీపంలో ఉన్నటువంటి మోడల్ స్కూల్ దగ్గరికి వెళ్లేసరికి డ్రైవరు బండిని రోడ్డు సైడ్ కు దించేసరికి అక్కడ గుంత ఉండడంతో ఆ వేగంలో ఆటో కంట్రోల్ కాక పల్టీలుకొట్టడం జరిగింది.అందులో ఉన్నటు వంటి ఏడు మంది కూలీలకు తీవ్ర గాయాలు అయ్యాయి మరికొందరికి చిన్న దెబ్బలతో బయట పడ్డారు సంఘటన స్థలానికి చేరుకున్నటువంటి ప్రజలు 108 అంబులెన్స్ కు ఫోన్ చేసి సమీపంలో ఉన్నటువంటి పోరుమామిళ్ల ప్రభుత్వ హాస్పిటల్లో తరలించారు ఇదంతా కేవలం డ్రైవర్ యొక్క నిర్లక్ష్యం వల్లనే అని స్థానికులు ప్రజలు కూడా తీవ్ర బాధాకరంగా తెలియజేశారు సంఘటన స్థలాన్ని చేరుకున్న గ్రామ ప్రజలందరూ కూడా పేదరికంలో ఉన్నటువంటి కూలీలకు ఇలా జరగడం బాధాకరమని ప్రభుత్వం తానా వంతు బాధ్యతాయుతంగా నష్టం జరిగినటువంటి కుటుంబాలకు ఎంతో కొంత ఆర్థిక సహాయం చేయాలని ప్రమాదానికి గురైనటువంటి కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంతో తెలియజేశారు.

# ఉచిత మెడికల్ క్యాంప్

**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల మునిసిపాలిటీ పరిధి లో ఉన్న రాజారెడ్డి పార్కు సమీపంలో ఉన్న వైఎస్ సుందర్ రెడ్డి బాలిక వసతి గృహం నందు 1 నుంచి 10 వ తరగతి వరకు ఉచిత మెడికల్ క్యాంప్ ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి , ఛైర్మెన్ వరప్రసాద్ మరియు రాష్ట్ర డైరెక్టర్ హోల్ గంగాధర్ రెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని ప్రార్భించడం జరిగింది.కార్యక్రమం లో వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని ఈ మెడికల్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని వైద్య అధికారులు తెలిపినటువంటి సూచనలు సలహాలు తప్పనిసరిగా పాటించవలనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.





సాగులో ఉన్న పశువు పంట(ఫైల్‌ఫోటో)

# 19 నుంచి పసుపు రైతులకు అవగాహన సదస్సులు

– సీనియర్ శాస్త్రవేత్త బాలక్రిష్ణ

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** పసుపు రైతులకు ఈ నెల 19 ,20 తేదీలలో యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వనిపెంట కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎం బాలకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ మండలంలోని రైతులు ఈ నెల 19,20వ తేదీలలో అనగా మంగళ, బుధవారం పసుపు సాగులో యాజమాన్య పద్ధతుల పై శిక్షణా కార్యక్ర మం, కృషి విజ్ఞాన కేంద్రం, వనిపెంట లో జరుగు తుందన్నారు. కావున దువ్వూరు మండలంలోని పసుపు పంట సాగు చేసిన రైతు సోదరులు అందరు హాజరు కావాలని ఆయన కోరారు.

# నీటి అవగాహననే రాయలసీమకు రక్ష



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** నీటి అవగాహననే రాయలసీమకు రక్షరైతు నాయకులు.సాగునీటి ప్రాజెక్టుల పైన నీటి అవగాహన రాయలసీమ ప్రజలకు రైతులకు రక్షాఅని రాయలసీమ సాగునీటి సమితి అధ్యక్షులు బొజ్జ దశరథ రామ్ రెడ్డి అన్నారు.ఈరోజు మైదుకూరులో రైతు సేవా సమితి సంవత్సర కాల ఉద్యమ పరిస్థితుల పైన, భవిష్యత్తు ఉద్యమ స్థితిపై సమావేశ సందర్భంగా రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఏవి .రమణ. అధ్యక్షతన జరిగిన సమావేశానికి హాజరైన సందర్భంగా దశరథ రామ్ రెడ్డి రచించిన నీటి అవగాహనే రాయలసీమ రైతులకు ప్రజలకు రక్ష అనే పుస్తకాన్ని ఆవిష్కరించి అనంతరం జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దేశంలో కులాలపరంగా, ఉద్యోగాలపరంగా, ఈ విధరూపాలలో సంఘటిత మవుతున్నారు తప్ప రైతులు పండించిన పంట పంటల గిట్టుబాటు ధరల కోసం కానీ, పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల కోసం కానీ, పెరిగిన ఎరువుల ధరల కోసం గాని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తెచ్చే రైతులను నష్టపరిచే చీకటి చట్టాల రద్దు కోసంగాని రాయలసీమ రైతులు సంఘటితం కావడం లేదని ప్రస్తుత పరిస్థితుల్లో రాజకీ యాల కతీతంగా రైతులకు పైన ఉన్న సమస్యలపై అవగాహన కల్పించి రైతులను సంఘటిత పరిచి తమ హక్కుల కోసం ప్రభు త్వాలను ప్రశ్నించే విధంగా తయారు చేయకపోతే రాయలసీమ రైతుల పరిస్థితి మరింత స్థాయిలో దిగజారి పోతుందని ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితు లలో రాయలసీమ వ్యాప్తంగా రాజకీయాలకు అతీతంగా రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉద్యమిస్తున్న విధముగానే కడప జిల్లాలో రైతు సేవా సమితి గత సంవత్సర కాలంగా వైయస్సార్ కడప జిల్లాలో రైతన్న సమస్యలతో పాటు ప్రజా సమస్యలపై కూడా ఎప్పటికప్పుడు ఉద్యమిస్తు నన్నందుకు ఉద్యమ వందనాలని అని భవిష్యత్తులో రైతు సేవా సమితి కడప జిల్లాలో చేసే ఉద్యమాలకు మా వంతు సహకారంఅందిస్తామనిఅలాగే రాయల సీమ సాగు నీటి సాధన సమితి రాయలసీమ రైతాం గసమస్యల పైన కలిసి పని చేయాలని దశరథ రామ్ రెడ్డి కోరారు.ఏవి .రమణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ ప్రజాసంఘాల నాయ కులుద శరథరామ్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి,రైతు రాజ్యం గుర్రప్ప నాయుడు, ఆర్‌టిపికార్మిక నేత వి .సుబ్బిరెడ్డి, సిపిఐ ఎంఎల్ గుజ్జుల రమణ, ఎమ్మార్పీఎస్ నేత మిద్దె వెంకటరమణ, యువ నాయకుడు గంజుగుంట నాగరాజు, సీనియర్ రైతు నాయకులు కాజీపేట ఎరుకల రెడ్డి తోపాటు రైతు సేవాసమితి నాయకులు సహదేవుడు, రామ్మోహన్, శ్రీనివాసులు వెంకటస్వామి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం,
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నందలూరు మండలంఅధ్యక్షుడిగా షేక్ మహమ్మద్ షఫీవుల్లా

**నందలూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ఉపాధ్యా యసంఘం ఆంధ్రప్రదేశ్‌రాజంపేటరీజి యన్ సమావేశంలో నందలూరు మండలంఅధ్యక్షుడిగాషేక్మ హమ్మద్‌షఫీ వుల్లా ప్రధాన కార్య దర్శిగాలీలాకృష్ణయ్యఆర్థికకార్యదర్శిగామార్కం దేయరెడ్డి ఎన్నికైనట్లురాష్ట్రకౌన్సిలర్అల్లంఅశోక్ కుమార్ తెలిపారు

## ఘనంగా అమ్మవారికి పూజలు



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** మండలంలోని అనంతపురం గ్రామంలో వెలిసిన గంగమ్మ తల్లి ఆలయానికి ఆదివారం వేలాది మంది భక్తులు తరలి రావడంతో జాతరలా మారింది. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది. వేలాది మంది భక్తులు ఆలయానికి తరలి రావడంతో ఆలయ క్యూ లైన్లో గంటలకొద్దివేచి ఉండాల్సి రావడంతో ఆలయ చైర్మన్ సామాల నరసింహారెడ్డి, కార్యనిర్వహణాధికారి రవీంద్ర రాజులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అమ్మవారికి మొక్కులు ఉన్న భక్తులు బోనాలు సమర్పించి తలనీనాలు అర్పించారు.ఆలయ ప్రాంగణంలో శీతల పానీయాలు అంగళ్లు మిఠాయి అంగళ్ళు వెలిశాయి. ఆలయ అర్చకులైన ఆదిమూలం వంశీయులు భక్తులకు అమ్మవారి దర్శనాన్ని కల్పిస్తూ తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు, పూజారులు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బి. కొత్తకోట నుంచి కాలినడకన తిరుమలకు...

**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనం కోసం ఆదివారం బి. కొత్తకోట మండలం బీరంగి గ్రామం నుంచి 80 మంది భక్తులు గోవింద మాలలతో తిరుమలకు బయలుదేరారు. ఇక్కడ నుంచి రాత్రికి అమరనారాయణ పురం కు చేరుకొని, సోమవారం ఉదయం మళ్లీ భక్తులపాదయాత్రప్రారంభమవుతుంది. ఈ సందర్భంగా తిరుమల పాదయాత్ర బృంద సభ్యులు వెంకటేష్, రామ్మూర్తి వెంకటప్ప కేశవలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వైకుంఠ ఏకాదశి సందర్భంగా మా గ్రామంలో నుండి భక్తులు బయలు దేరడం ఆనవాయితుగా వస్తుందని అందులో భాగంగా ఆదివారం బీరంగనుండి బయలుదేరి ఈనెల 23వ తేదీన తిరుమల చేరుకుని స్వామివారి దర్శనం చేసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ వెంకటేష్, రామ్మూర్తి, వెంకటప్ప, వెంకటేష్ కేశవ, శంకర,రవి, కళావతి, సుజాత, శోభ, రాజేశ్వరి, శాంతమ్మ, తదితర భక్తులు తిరుమలకు బయలుదేరారు.



## ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన

– వెల్ విషర్స్ స్వచ్ఛంద సంస్థ స్థాపకులు గిరీష్ నల్లగుట్ల

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** బెంగళూరుకు చెందిన సప్తగిరి ఆసుపత్రి వారి సౌజన్యంతో స్థానిక స్వచ్ఛంద సేవా సంస్థ వెల్ విషర్స్ ఆధ్వర్యంలో ఆదివారం కదిరి రోడ్డులోని రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమీ ఆవరణంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు పూర్తిగా వినియోగించుకున్నారని గిరీష్ నల్లగుట్ల అన్నారు.గుండె,న్యూరో,కిడ్నీలో రాళ్లు,క్యాన్సర్,ఆర్థోపెటిక్ తదితర వ్యాధులకు సంబంధించిన డాక్టర్ల పలురకాలైన టెస్టులను నిర్వహిం చారు. ఇందులో 120 మంది వ్యాధిగ్రస్తులు పాల్గొని డాక్టర్ల సేవలను సద్వినియోగ పరుచుకున్నారు.సదరు వ్యాధిగ్రస్తులకు ఉచిత పరీక్ష చేయించడంతో పాటు మందులను కూడా ఉచితముగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ఇక్కడ సమస్యలు ఉన్న వ్యాధిగ్రస్తులను తమ బెంగళూరు ఆసుపత్రికి రెఫర్ చేశామన్నారు.వారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైద్య సేవలు అందిస్తామన్నారు.ఈ క్యాంప్ విజయానికి దోహదపడిన వెల్ విషర్స్ సంస్థ స్వచ్ఛంద సేవకులు సురేంద్ర, అరుణ్, కుమార్, జ్ఞానేంద్ర, హరి, అలీ, గోపి, రజియా, కుసుమ, లక్ష్మీపతి, శ్రేయస్, తయాబ్, మహేష్, హరీష్, గిరీష్,నరేష్,కిషోర్ తదితరులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.




సూర్య

**పాఠకులకు విజ్ఞప్తి**

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


## అంగన్వాడీలకు సీఎం ఇచ్చిన వాగ్దానం వెంటనే నెరవేర్చాలి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** అంగన్వాడీలకు సీఎం ఇచ్చిన వాగ్దానం వెంటనే నెరవేర్చాలని ఏఐటియుసి సిఐటియు ఆధ్వర్యంలో వినూత్నంగా చెవిలో పువ్వు పెట్టుకొని నిరసన తెలియజేశారు ఆదివారం2023 డిసెంబర్ 14వ తేదీ నుండి జమ్మలమడుగు ఐసిడిఎస్ ఆఫీసు ఎదుట అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఏఐటీయూసీ సిఐటియు ఇతర సంఘాల అనుబంధం వారి న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా జమ్మల మడుగు లోని ఐసీడీఎస్ కార్యా లయం ఎదుట వినూత్న రీతిలో చెవిలో పూలు పెట్టుకొని నిరసన తెలిపారు.ఈ సంద ర్భంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హల్పర్స్ యూని యన్ అధ్యక్ష,కార్యదర్శులు లక్ష్మీదేవి, భాగ్యలక్ష్మి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ లు మాట్లాడుతూ.. 2019 ఎన్నికల ముందు అంగన్వాడీ టీచర్లకు తెలంగాణ కన్నా అదనంగా వెయ్యి రూపాయలు జీతం పెంచుతానని ప్రకటించారని నేటికీ నాలుగున్నర సంవత్సరం గడిచిన ఒక్క రూపాయి కూడా పెంచలేదని ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టు కోవాలని ఆయన డిమాండ్ చేశారు. అంగన్వాడీ లందరికీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాటివిటీ ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగభాగం పెన్షన్ కల్పించాలని, హెల్పర్లకు ప్రమోషన్లకు వయో పరిమితి 50 సంవత్సరాల పెంచాలని, మినీ సెం టర్లు మెయిన్ సెంటర్లుగా మార్చాలని, ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేసి యాప్ లు కలిపి ఒకేయాప్‌గామార్చాలని, సర్వీసులో ఉండి చనిపోయిన అంగ న్వాడీ కుటుంబంలో ఒకరి ఉద్యోగం ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న సెంటర్ హద్దులు 2017 పీఏ బిల్లులు బకాయిలుచెల్లించాలని,ఉచితభీమా సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథ కాలన్నీ అంగన్వాడీలకు ఆయాలకు వర్తిం పచేయాలని అంగన్వాడీ సెంటర్లన్నీ ప్రీస్కూల్స్‌గాబలోపేతంచేయాలని,నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు.వీరికి మద్దతుగా ఉపాధ్యాయ సంఘం నాయకులు గురు కుమర్‌తదితరులుమద్దతుతెలిపారు.వివిధ మండ లాలకు చెందిన అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



# మోడీ పాలనలో ప్రమాదంలో భారతదేశం

## ఏపీసిసి మైనార్టీ ఉపాధ్యక్షుడు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజం



**కడప సెవెన్ రోడ్స్ మేజర్ న్యూస్ :** అసమర్ధ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వ పాలనలో భారతదేశం పెను ప్రమాదంలో పడిందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ విభాగపు ఉపాధ్యక్షుడు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజమెత్తారు. కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేవలం ఈవీఎంల అంకెల గారడీతో అధికారం చాలా ఇస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్యం లౌకిక వాదం శాంతి భద్రతలు మతసామరస్యం సోదర భావం వంటి అత్యున్నత భారత రాజ్యాంగ విలువలను అనునిత్యం ఖూనీ చేస్తూ మత విద్వేష పరిపాలన కొనసాగిస్తుందని విమర్శించారు. ఇటీవల లోక్సభలో కొందరు వ్యక్తులు జొరబడి, దేశ అత్యున్నత చట్టసభల విధులకు భంగం కలిగించడమే కాకుండా సభ్యులను భయభ్రాంతులకు గురి చేయడం శోచనీయమన్నారు. పార్లమెంటు భద్రతా వలయాన్ని ఛేదించి అగంతకులు లోనికి ప్రవేశించి అలజడి సృష్టించడాన్ని తీవ్రంగాఖండిస్తున్నామన్నారు. ఈ అమానుష ఘటన జరిగిన రోజు నుండి ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర హెూం మంత్రి అమిత్ షా సభలకు హాజరు కాకుండా ప్రభుత్వం నుండి దేశభద్రత పార్లమెంటు భద్రతపై సమాధానం చెప్పకుండా తప్పించుకు తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు ఇలాంటి పిరికి పాలకులు దేశానికి అవసరం లేదన్నారు. ఇటీవల కేంద్ర హెూం మంత్రి అమిత్ షా స్వర్గీయ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ పై అబద్ధాలు వల్లిస్తూ మాట్లాడటం దారుణమన్నారు. జమ్మూ కాశ్మీర్లో ఉగ్రవాదం అణచివేసామని , ఆర్టికల్ 370 రద్దు చేశామని జబ్బలు చరుస్తూ, కనుబొమ్మలు ఎగరేస్తూ నియంతలా వ్యవహరించిన హెూం మంత్రి అమిత్ షా లోక్సభపై జరిగిన అమానుష కాండకు సమాధానము ఇవ్వలేకపోతున్నాడని దుయ్య బట్టారు. దేశంలో ప్రజల మధ్య మత చిచ్చు పెడుతూ, విద్వేష పాలన కొనసా గిస్తున్నారని ఆరోపించారు. అంతే కాకుండా బిజెపి ప్రభుత్వమే అరాచకం సృష్టిస్తూ ప్రజల దృష్టిని మరల్చడానికి కుట్రలు చేస్తుందని ఆరోపించారు. నిరుద్యోగులను కోట్ల సంఖ్యలో పెంచేశారని, దేశంలో పేదరికం పెరిగిపో తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగాన్ని పెంచి పోషించి నరక పాలన కొనసాగిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వ హయాంలో దేశాన్ని విధ్వంశం చేస్తున్నారన్నారు. నరేంద్ర మోడీ మత విద్వేష పాలనలో అధిక ధరలు దారిద్యం, పేదరికం, నిరు ద్యోగం, ఆకలి చావులు, మహిళలపై అత్యాచారాలు, రైతుల ఆత్మహత్యలు వంటి భయానక సమస్యల ను పరిష్కరించడంలో బీజేపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. వాటి నుండి ప్రజల దృష్టిని మరల్చ డానికి ముస్లిం మైనార్టీలపై దాడులు చేయిస్తూ, మతం పేరిట దళితులు, క్రైస్తవులను అంతమొందించేందుకు ఆర్ఎస్ఎస్ దాని మూక సంస్థలు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. భారత రాజ్యాంగాన్ని అటకెక్కించి కేవలం మత ఫాసిస్టు ఆర్ఎస్ఎస్ దాని మూక సంస్థలకు అండగా నిలుస్తున్న బిజెపి ప్రభుత్వం, చట్టసభలను కూడా కాపాడుకోలేని అత్యంత హీనస్థితికి దిగజారింది విమ ర్శించారు. అధికారం కట్టబెట్టిన ప్రజలపై దుర్మార్గపు పాలన సాగిస్తూ, ప్రశ్నించే వారిని అపద్దపు కేసులతో జైలుకు పంపిస్తున్నా రవి ఆవేదన వ్యక్తం చేశారు. లోక్సభ లో అలజడి సృష్టించిన అగంతకుల వారి మద్దతుదారుల నినాదాలు కూడా నరేంద్ర మోడీ, అమిత్ షా నియంతృత్వం పైనే నినదించడం గమనార్హమన్నారు . దేశంలో ప్రజలపై బిజెపి ప్రభుత్వం అంతర్యుద్ధం కొన సాగిస్తోందని ధ్వజమెత్తారు. లోక్సభలో జరిగిన ఈ అమానుష ఘటన, భద్రత డొల్లతనం పై ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా నిరంకుశత్వం, అహంకారానికి నిదర్శనం మన్నారు. చట్టసభలకు ఎన్నికైన సభ్యులను కాపాడలేని దద్దమ్మగా మోడీ, అమిత్ షా మిగిలిపోయారన్నారు. ఈ సమావేశంలో పిసిసి కార్యదర్శి మోపురి వెంకటరమణారెడ్డి, మాజీ కార్పొరేటర్ రహమతుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# 2024 ప్రొద్దుటూరులో టిడిపి జెండా విజయకేతనం తధ్యం

## – టిడిపి ఇంచార్జి ప్రవీణ్ రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్న్యూస్ :** 2024లో ప్రొద్దుటూరులో టిడిపి జెండాను విజయకేతనం తధ్యం అని టిడిపి ఇంచార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక టిబి రోడ్డు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరులో టిడిపి తరపున పోటీ చేయబోయేది తానేనన్నారు. ఎమ్మెల్యే రాచమల్లు వేల కోట్ల డబ్బు సంపాదన మత్తులో దౌర్జన్యం అజెండాగా పెట్టుకున్నాడని విమర్శించారు. బీసీ మహిళా ఎస్సై హైమావతి పై జరిగిన దాడి జరిగితే ఇంత వరకు నిందితులను పట్టుకోలేదని, సాటి ఎస్సై మహిళ పై దాడి చేస్తే పోలీసులు ఏమి చేస్తున్నారో తెలియడం లేదన్నారు. అధికార పార్టీ నాయకులు ఇంతవరకు ఈ సంఘటనను ఖండించలేదో తెలపాలన్నారు. ఇర్ఫాన్ అసమ్మతి వర్గాన్ని పత్రికీ డిన్నర్ ఇస్తే, ఎమ్మెల్యే రాచమల్లు అనుచరులు కౌన్సిలర్ లు ఆంధ్రజ్యోతి కార్యాలయం దగ్గర నిరసన ధర్నా చేయటం ఏమిటన్నారు. ఇర్ఫాన్ తో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేయించి ఖండించాల్సిన విషయంలో ధర్నా చేయటం హేయమైన చర్య అన్నారు. ఎమ్మెల్యే రాచమల్లు పత్రికా స్వేచ్ఛను హరిస్తున్నారన్నారు. రాచమల్లు వల్ల ప్రొద్దుటూరులో శాంతియుత వాతావరణం హరించిందన్నారు. వైసీపీ నాయకుల మాటలు విని పోలీసులు తప్పుడు కేసులు బనాయించి స్టేషన్ కు పిలిస్తే తానే స్వయంగా స్టేషన్ దగ్గర ధర్నా చేస్తానని తెలిపారు.

# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి

**పోరుమామిళ్ల మేజర్న్యూస్ :** పోరుమామిళ్ల మండలం పులివీడు గ్రామపంచాయతీ పుల్లివీడు గ్రామ నివాసి అయిన కీర్తిశేషులు చెరుకూరి పెద్ద ఫకీరయ్య కుమారుడు చెరుకూరి బాబా ఫక్రుద్దీన్ అలియాస్ బుజ్జి నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి హాజరయ్యారు. డి సి గోవింద్ రెడ్డిని పులివీడు మెయిన్ రోడ్డునుండిబ్యాండ్మేళాలతో,తప్పెట్లతో, బానసంచా పేలుస్తూ భారీగా ఊరేగింపు నిర్వహించారు. బుజ్జి కుటుంబం వృత్తిరీత్యా అమెరికాలో స్థిరపడి సొంత ఊరైన పులివీడులో నూతనంగా ఇల్లు నిర్మించాడు. అనంతరం బుజ్జి కుటుంబ సభ్యులు ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డిని మరియు మండల ఉపాధ్యక్షులు సీఎం భాష, రంగసముద్రం గ్రామపంచాయతీ సర్పంచ్ చిత్త రవి ప్రకాష్ రెడ్డిని ఘనంగా సన్మానించడం జరిగింది. పసందైన విందును బుజ్జి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పుల్లివీడు గ్రామపంచాయతీ సర్పంచ్ రఘునాథరెడ్డి, మాజీ మండలఅధ్యక్షులుపోతుగంటిబాలయ్య,మండలకోఆప్షన్నెంబర్ అల్లా, పోరుమామిళ్లపంచాయతీవైస్ప్రెసిడెంట్రాళ్లపల్లి రవికుమార్, హబీబ్ భాష, బట్టు కాశయ్య, పోతుగంటి మహమ్మద్ రఫీ, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ కోదండ రామస్వామి వారి విగ్రహ ప్రతిష్ట....



**ములకలచెరువు,మేజర్న్యూస్ :** ములకలచెరువు మండలంలోని కోనేటివారిపల్లి గ్రామంలో ఆదివారం వేద పండితులచే సూర్యోదయాత్పూర్వం సుప్రభాతం, ఉషఃకాలపూజ ఉ 5-6 గం"మధ్య శుభ ధనుర్ లగ్నమందు శ్రీ స్వామివారి మూల విగ్రహ ప్రతిష్ఠ, కళా న్యాస హెూమము, హెూమము, నేత్రోన్మేళనము, ప్రాణ ప్రతిష్ఠ, గోదర్శనము, జ్వాలా దర్శనము, అజ్య ప్రాశనము, కూష్మాండబలి, బలిహరణము, మహాకుంభాభిషేకము, పూర్ణాహుతి, మహానైవేధ్యము, నీరాజనము, మంత్రపుష్పము, శ్రీ స్వామివారి కళ్యాణము మహామంగళహారతి, తీర్థ ప్రసాదవినియోగము. ఋత్విక్ఆచార్యసన్మానంసంభావణతదుపరి అన్నదానము, రాత్రికి పండరిభజన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కోనేటివారిపల్లి పంచాయతీ గ్రామ ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మదూరు వారి వివాహ వేడుకలలో వైసిపి నాయకులు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ :** పులివెందుల లోని వి జే గార్డెన్స్ ఫంక్షన్ నందు జరిగిన మదూరు వారి వివాహ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ వివాహ వేడుకలకు ముఖ్య అతిథులుగా వైకాపా నాయకులు పులివెందుల మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి , మరియు ఛైర్మెన్ వరప్రసాద్ , రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి లు హాజరు అయ్యి నూతన వధూవరులను నిండు నూరేళ్లుఆయురారోగ్యాలతోసుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వచనాలు అందించారు. కార్యక్రమంలో నూర్ బాషా సంఘం అధ్యక్షులు రసూల్ ,బంధుమిత్రులుశ్రేయోభిలాషులు, హాజరు కావడం జరిగింది.

# రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నందలూరు మండలంఅధ్యక్షుడిగా షేక్ మహమ్మద్ షఫీవుల్లా



**నందలూరు, మేజర్న్యూస్ :** రాష్ట్ర ఉపాధ్యా యసంఘం ఆంధ్రప్రదేశ్ రాజం పేట రీజియన్ సమావేశంలో నందలూరు మండలంఅధ్యక్షుడిగాషేక్మ హమ్మద్షఫీ వుల్లా ప్రధాన కార్యదర్శి గాలీలా కృష్ణయ్య ఆర్థిక కార్య దర్శిగా మార్కండేయరెడ్డిఎన్నికైనట్లురాష్ట్రకౌన్సిలర్అల్లంఅశోక్ కుమార్ తెలిపారు

# వెంకటరమణుడికి పుష్పయాగం



**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల శ్రీ పద్మావతి కళ్యాణ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామిఆలయంలో ధనుర్మాసాని పురస్కరించుకొని ఆదివారం వెంకటరమణుడికి పుష్పయాగాన్ని ఆలయ పండితులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లోభాగంగా పవిత్రమైన ధనుర్మాసం సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఉదయాస్తమాన ధనుర్మాస ఆరాధన పంచామృత అభిషేకం, సహస్ర నామార్చన, తోమాల సేవ, బిల్వపత్రాలతో సహస్రనామార్చన, ప్రాతక్కాల ఆరాధన, తులసి ఆకుల తో 108 నామ పారాయణ, తదితర పూజా కార్యక్రమాలను వేద పండితులు ఆలయ నిర్వహకుల ఆధ్వర్యంలో శ్రీవారి పుష్పయాగాన్ని శాస్త్రోత్తంగా సాంప్రదాయంగా గోవింద నామస్మరణతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుష్పయాగ పూజ కార్యక్రమానికి హాజరైనటువంటి భక్త జనానికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# గుండాల రాఘవేంద్ర వివాహ నిశ్చితార్థం వేడుకల్లో టీటీడీ నేత సుగవాసి ప్రసాద్ బాబు

**రాయచోటి మేజర్న్యూస్:** రాయచోటి పట్టణం వాస్తవ్యులు గుండాల రాఘవేంద్ర వివాహ నిశ్చితార్థం బద్వేల్ రాఘవేంద్ర కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన కార్యక్రమానికి మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మన్నేరు రామాంజి, బడిశెట్టి రవి, రాజశేఖర్, రాజా, సతీష్ రెడ్డి రాయచోటి నుండి పలువురు ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొని వేరువేరుగా శుభాకాంక్షలు తెలియజేశారు.



# కుటుంబ కలహాలతో ఇద్దరు మహిళలు ఆత్మహత్యాయత్నం



**మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ :** కుటుంబ కలహాలతో ఇద్దరు మహిళలు పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఆదివారం మదనపల్లి జిల్లా ఆసుపత్రిలో చేరారు. ఇందుకు సంబంధించి ఆసుపత్రి అవుట్ పోస్టు పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. కురబలకోటకు చెందిన మహబూబ్బాషా భార్య అమ్మాజీ (32)భర్తతోగొడవపడిపురుగుమందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబీకులు గమనించి ఆమెను చికిత్స కోసం వెంటనే మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలుకుంటోంది. అలాగే భర్త రోజు ఇంటికి రావడం లేదన్న కోపంతో భర్తతో గొడవపడి ములకలచెరువుకు చెందిన చిరంజీవి భార్య కె శ్రావణి (23)వాస్మోల్‌పాయిజన్‌తాగిఆత్మహత్యాయత్నానికిపాల్పడింది. తల్లిదండ్రులు గమనించిబాధితురాలని చికిత్స నిమిత్తం 108లో హుటాహుటిన మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించగా డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించారు. ఆమె పరిస్థితి విషమించడంతో వెంటనే ఆమెను మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. ములకలచెరువు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గాయత్రి తెలిపారు.

# ధాత్రి ఫౌండేషన్ గౌరవాధ్యక్షులుగా డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** సమాజ సేవా కార్యక్రమాలలో తనదైన పాత్ర పోషిస్తున్న ధాత్రి ఫౌండేషన్ గౌరవాధ్యక్షులుగా డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారిని నియమిస్తున్నట్లు ధాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ స్వాతి ప్రకటించారు.ఆదివారం స్థానిక శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు జరిగిన విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ పంపిణి కార్యక్రమానికి డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారిహాజరయ్యారు.అలాగేఅయనఅతిథులతో కలసి విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ పంపిణి చేశారు.అనంతరం అయన మాట్లాడుతూ తనపై గౌరవంతో తనను ఫౌండేషనుకు గౌరవ అధ్యక్షులుగా అవకాశం ఇవ్వడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.పేద విద్యార్థులు విద్యాభివృద్ధికి మరియు సమాజహితం కోరుతూ ధాత్రి ఫౌండేషన్ అందిస్తున్న సేవలు ఆదర్శంగా ఉన్నాయన్నారు. అలాగే తాను సైతం సేవా కార్యక్రమాల్లో భాగస్వాములై సహకారం అందిస్తామని ప్రకటించారు.ధాత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యా ర్థులకు లేదా పేదలకు ఎవరైనా కంటి చూపుతో ఇబ్బంది పడుతుంటే వారికి లయన్స్ క్లబ్ తరపున లయన్స్ కంటి ఆసుపత్రిలో ఉచితంగా వైద్య సహా యం అందిస్తామని చెప్పారు.అనంతరం ధాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు స్వాతి అతిథులతో కలసి భాస్కరాచారిని శాలువ,జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు.



# కులాంతర వివాహం చేసుకున్న ప్రేమికులు..

- మదనపల్లి పోలీసుల రక్షణ కోరిన జంట..

- తల్లిదండ్రులతో ప్రాణహాని ఉందని వేడుకోలు...



**మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ :** పెద్దలనుఎదిరించి కులాంతర వివాహం చేసుకున్న ప్రేమికులు పెద్దల నుంచి ప్రాణ హాని ఉందంటూ రక్షణ కల్పించాలని ఆదివారం తాలూకా పోలీసులను ఆశ్రయించారు. వివరాలు.. మదనపల్లె మండలం, అంకిశెట్టిపల్లె పంచాయతీ, తుమ్మల తాండాకు చెందిన శంకర్ నాయక్ కుమారుడు గణేష్ నాయక్(22) తిరుపతిలో ఎంబీఏ చదువుతున్నాడు. ఈ క్రమంలో శ్రీకాళహస్తికి చెందిన సుధాకర్ గౌడ్ కుమార్తె గీతావాణి(22) కూడా తిరుపతిలోనే ఎంసీఏ చదువుతోంది. ఇద్దరు రెండేళ్ల క్రితం తిరుపతిలో డిగ్రీ చదువుతూ ప్రేమలో పడ్డారు. అయితే గీతావాణి తల్లిదండ్రులకు ఈ పెళ్లి ఇష్టం లేకపోవడంతో రెండు రోజుల కిందట ఇంట్లో నుంచి గీతవాణి పారి పోయి ఆదివారంమదనపల్లెలోనిప్రియుడు గణేష్ నాయక్ ఇంటికి వచ్చేసింది. అనంతరం ఇద్దరు పట్టణంలోని అయోధ్యనగర్ రామాలయంలో ఆదివారం కులాంతర వివాహంచేసుకున్నారు.విషయంపెద్దల వరకు వెళ్లడంతో పెద్దల నుంచి ప్రాణహాని ఉందనిగుర్తించినజంటస్థానికతాలూకాపోలీసులనుఆశ్రయించి రక్షణ కల్పించాలని కోరారు. ఇద్దరూ మేజర్లు కావడంతో రక్షణ కల్పించినట్లు పోలీసులు తెలిపారు.

# యూసిఐల్ అసిస్టెంట్ మేనేజర్ కుమార్తె వివాహ వేడుకలో వైసీపీ నాయకులు వేల్పుల రాము



**వేముల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోని శ్రీకర్ ఫంక్షన్ హాల్ నందు యు సి ఐ ఎల్ అసిస్టెంట్ మేనేజర్ కుమార్తె వివాహ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. వాటిలో భాగంగా యూసిఐల్ అసిస్టెంట్ మేనేజర్ మోహన్ రెడ్డి కుమార్తె పల్లవి సాయి వివాహ వేడుకలో వేముల వైసీపీ నాయకులు వేల్పుల రాము, జడ్పీటీసీ బయపు రెడ్డి, మరకా కృష్ణ రెడ్డి, బీజేపీ శశి బుషన్, టీడీపీ వెంకట్రామిరెడ్డి, తుగూట్ల మధు, మరియి యూసిఐల్ జనరల్‌మేనేజర్ ఎం. స్. రావు, మేనేజర్ శేఖరం బాబు, యూసిఐల్ వాసు యూసిఐల్ ఎంప్లాయిస్ ముఖ్య అతిథులుగా హాజరై నూతన వధూవరులను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు వైకాపా నాయకులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు

